విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 70 | volume:: 1, Issue:70 | బుధవారం 08 అక్టోబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## శబరిమల అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్



**- ఐదు రోజుల పాటు టెంపుల్ ఓపెన్...**
**- గోల్డ్ వివాదంపై సిట్?**
**- బంగారు పూత వివాదంపై సిట్ దర్యాప్తునకు ఆదేశించిన హైకోర్టు..**

శబరిమల అయ్యప్ప భక్తులకు గుడ్ న్యూస్. కేరళ పతనంతిట్ట జిల్లాలోని శబరిమల అయ్యప్ప ఆలయాన్ని తులం మాస పూజల కోసం అక్టోబర్ 17– 22 వరకు తెరవనున్నారు. అక్టోబరు 17న సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరవనున్నట్లు ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు (టీడీబీ) ప్రకటించింది. ఉదయాస్తమాన పూజ, పడిపూజ, కలశాభిషేకం, పుష్పాభిషేకం వంటి ఐదు రోజుల ప్రత్యేక ఆచారాల తర్వాత అక్టోబర్ 22న రాత్రి 10 గంటలకు మూసివేస్తామని తెలిపింది. ఈ మేరకు ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు ప్రకటన విడుదల చేసింది. మరోవైపు, శబరిమల గర్భగుడి ముందున్న ద్వారపాలక విగ్రహాలకు బంగారు పూతపూసిన రాగి తాపడాలను ఆలయం తెరిచిన వెంటనే అంటే అక్టోబర్ 17న ఏర్పాటు చేస్తామని ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు స్పష్టం చేసింది. కేరళ హైకోర్టు, ఆలయ ప్రధాన పూజారి నుంచి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, శబరిమల ఆలయంలోని విగ్రహాల బంగారం తాపడం బరువు తగ్గడంపై జరుగుతున్న వివాదంపై కేరళ దేవస్వమ్ మంత్రి కె. రాధాకృష్ణన్ స్పందించారు. శబరిమల వద్ద అన్ని కార్యకలాపాలు పూర్తి పారదర్శకతతో జరుగుతున్నాయని చెప్పారు. ఈ అంశంపై హైకోర్టు పూర్తి విచారణకు ఆదేశించిందని, నివేదికను అందిన తర్వాత నిందితులపై తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. శబరిమల అయ్యప్పను దర్శించుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా వర్చువల్ క్యూ విధానంలో దర్శన టికెట్లు పొందొచ్చు. తులం మాస దర్శనం కోసం బుకింగ్‌లు సోమవారం సాయంత్రం 5 గంటలకు అధికారిక వెబ్ సైట్ ద్వారా ప్రారంభమయ్యాయి. ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలకు ఆన్‌లైన్ బుకింగ్ నుంచి మినహాయింపును ఇచ్చారు. ప్రస్తుతం వర్చువల్ క్యూ వ్యవస్థను నిర్వహిస్తున్న కేరళ పోలీసులు భక్తుల భద్రత గురించి చర్యలు తీసుకుంటున్నారు. సజావుగా తీర్థయాత్ర అనుభవాన్ని పొందడానికి భక్తుల సహకారం కూడా తమకు అవసరమని తేల్చిచెప్పారు. రోజువారీ యాత్రికుల సంఖ్యను పరిమితం చేసే వర్చువల్ క్యూ వ్యవస్థను, అంచనా వేసిన రద్దీని నిర్వహించడానికి అమలు చేస్తున్నారు.


## పొన్నం ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు



- అడ్లూరి లక్ష్మణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదు..
- అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి..
- కమిషన్‌కు ఫిర్యాదు చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం

తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు దాఖలైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, అందుకు ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. సహచర మంత్రి అన్న విజ్ఞత లేకుండా, ప్రజల్లో ఉన్నామనే ఆలోచన లేకుండా మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి లక్ష్మణ్‌ను దూషించడం సరికాదని, దీనిని తాము ఖండిస్తున్నామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను తక్షణమో సుమోటోగా స్వీకరించి అట్రాసిటీ కేసు నమోదు చేయడంతోపాటు కమిషన్ తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ స్పీకర్, కార్యదర్శిల దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు.

# హైవేపై కూలిన మెడికల్ హెలికాప్టర్



**- హైవే 50పై ఓ కారు మీద తలకిందులుగా పడ్డ వైనం...**
**- ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు...**
**- ఘటనతో హైవేపై పూర్తిగా నిలిచిపోయిన రాకపోకలు....**
**- ప్రమాద కారణాలపై అధికారుల దర్యాప్తు ప్రారంభం...**

అమెరికాలో సోమవారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోగులను అత్యవసరంగా ఆసుపత్రులకు తరలించే ఓ మెడికల్ హెలికాప్టర్ (ఎయిర్ అంబులెన్స్) రద్దీగా ఉండే హైవేపై కుప్పకూలింది. ఈస్ట్ శాక్రమెంటోలోని హైవే 50పై ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో హెలికాప్టర్ నేరుగా ఓ వాహనంపై తలకిందులుగా పడిపోవడంతో, ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్లు శాక్రమెంటో అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. 'రీచ్ ఎయిర్ మెడికల్ సర్వీసెస్'కు చెందిన ఎయిర్‌బస్ హెచ్–130 హెలికాప్టర్ యూసీ డేవిస్ మెడికల్ సెంటర్ పైనుంచి టేకాఫ్ తీసుకున్న కొద్దిసేపటికే ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాద సమాచారం అందిన వెంటనే అత్యవసర సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ప్రమాదంతో హైవే 50పై తూర్పు వైపు వెళ్లే మార్గాన్ని పూర్తిగా మూసివేసి, ట్రాఫిక్‌ను మళ్లించారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన చిత్రాల్లో ఎరుపు రంగు హెలికాప్టర్ హైవే మధ్యలో కారుపై తలకిందులుగా పడి ఉన్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో హెలికాప్టర్ ఆసుపత్రికి వెళుతోందా? లేక రోగిని తీసుకుని వస్తోందా? అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని, అధికారులు దర్యాప్తు ప్రారంభించారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

## రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలు



ప్రస్తుతం సమాజంలో స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ మన రోజువారీ జీవితంలో ప్రధాన భాగమైపోయాయి. అయితే, సాంకేతికతో పాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. ఇటీవల సైబర్ మోసాలు గణనీయంగా పెరిగాయి. రోజురోజుకూ పెరుగుతున్న ఈ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయిచైతన్య ప్రజలను అప్రమత్తంగా ఉండేలా పలు సూచనలు చేశారు. ఈ ఏడాది మార్చి నుంచి సెప్టెంబర్ వరకు నిజామాబాద్ జిల్లాలో 33 సైబర్ నేరాలు నమోదయ్యాయి. ఈ సమయంలో బాధితులు మొత్తం రూ. 4.92 కోట్లు మోసపోయారు. ఆ మొత్తంలో రూ. 87 లక్షలు మాత్రమే రికవరీ అయ్యాయి. అంటే సుమారు 17.72 శాతం మాత్రమే మోసపోయిన డబ్బును తిరిగి పొందగలిగారు. సైబర్ మోసాలు ఎప్పుడు, ఎక్కడ జరిగే అవకాశముందో చెప్పడం కష్టం. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. నిజామాబాద్ సీపీ సాయిచైతన్య పేర్కొన్నట్టు, సైబర్ మోసానికి గురైనవారు వెంటనే "గోల్డెన్ అవర్"లో అంటే మోసం జరిగి గంటలోపు 1930 లేదా డయల్ 100కి ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే, వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చు. ఫిర్యాదు వేగంగా చేయకపోతే, నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని, అప్రమత్తత లేకపోతే పరిస్థితులు గందరగోళంగా మారుతాయని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఎక్కువగా సైబర్ మోసాలు సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని జరుగుతున్నాయి. మోసగాళ్లు స్టాక్ మార్కెట్ పెట్టుబడులు, ఏపీకే ఫైల్స్, పోలీసులు, ఈడీ, ఇన్కంట్యాక్స్ వంటి అధికారుల పేర్లను తప్పుగా ఉపయోగించి నోటీసులు పంపడం, డిజిటల్ అరెస్ట్ బెదిరింపులు చేయడం వంటి పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్నారు. చాలా మంది తమ అనుభవం లేకపోవడం, మోసపోయే పరిస్థితుల్లో ఎటువంటి సహాయం కోరాలో తెలియకపోవడం వల్ల భారీ మొత్తాలు నష్టపోతున్నారు. కేవలం క్షణాల్లో లక్షల రూపాయల వరకు వారి ఖాతాల నుంచి డబ్బులు కొల్లగొడుతున్నారు.ఇలాంటి సంఘటనల్లో మోసగాళ్లు ఎంత తెలివిగా, భయానకంగా ప్రజలను మోసం చేస్తున్నారో స్పష్టంగా చూపిస్తున్నాయి. అందుకే స్మార్ట్‌ఫోన్లకు వచ్చే అనవసర లింకులు, తెలియని వ్యక్తుల మెసేజులు, ఆన్‌లైన్ వ్యాపారాల ఆఫర్లు నుంచి ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఎటువంటి సందేహాలు ఉంటే వాటిని వెంటనే పోలీసులకు తెలియజేసి ఫిర్యాదుచేయాలి. సైబర్ మోసాలకు గురవకుండా ఉండేందుకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఎవరికైనా డిజిటల్ అరెస్ట్, ఏపీకే ఫైల్స్, బ్యాంకు ఖాతాల గురించి అప్రమత్తత లేకుండా సంభ్రమంలో పడకుండా, అధికారిక ఫిర్యాదు కేంద్రాల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కరించుకోవాలని సలహా అందిస్తున్నారు.

## ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల సేవ




**- అనుభూతులు పంచుకున్న ప్రధాని మోదీ..**

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ తన రాజకీయ జీవితంలో కీలక మైలురాయి అందుకున్నారు. ప్రభుత్వాధినేతగా ఆయన 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఓ ప్రభుత్వానికి అధినేత హోదాలో ఆయన 25 ఏళ్లుగా సేవలు అందిస్తున్నారు. అక్టోబర్ 7, 2025 నాటికి తన పరిపాలన 25 ఏళ్లకు చేరుకున్నట్లు ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. ఇదే రోజున 2001లో గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. దేశ ప్రజల జీవితాలను బలోపేతం చేసేందుకు, దేశ ఉజ్వల ప్రగతి కోసం ఆ నాటి నుంచి శ్రమిస్తున్నట్లు చెప్పారు.చాలా విపత్కర పరిస్థితుల్లో ఉన్న గుజరాత్‌కు తనను సీఎంగా చేశారని, ఆ బాధ్యతలను తనకు పార్టీ అప్పగించినట్లు గుర్తు చేశారు. భారీ భూకంపం, సూపర్ సైక్లోన్, వరుస కరవులతో సతమతం అవుతున్న గుజరాత్‌ను తన చేతుల్లో పెట్టారన్నారు. ఇక 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రధానిగా దేశానికి సేవ చేస్తున్నట్లు మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు. తన ట్వీట్స్‌లో వివిధ అనుభవాలను గుర్తు చేశారు.

## జూబ్లీహిల్స్ రేసులో లేనన్న బొంతు రామ్మోహన్



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ అధికార కాంగ్రెస్ పార్టీలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అభ్యర్థి ఎవరనే ఉత్కంఠ కొనసాగుతుండగానే, టికెట్ ఆశిస్తున్న ఇద్దరు కీలక నేతలకు సంబంధించిన వార్తలు పార్టీలో కలకలం రేపుతున్నాయి. బరిలో ఉంటారని భావించిన ముఖ్య నేతల్లో ఒకరు పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించగా, మరొకరు క్రిమినల్ కేసులో చిక్కుకున్నారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్‌ను ఆశిస్తున్న వారిలో ప్రముఖంగా వినిపిస్తున్న పేరు, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్. అయితే, తాను అభ్యర్థిత్వ రేసులో లేనని ఆయన స్పష్టం చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాను టికెట్ కోసం ఎవరినీ అడగలేదని, పార్టీ అధిష్టానం ఎవరిని బరిలోకి దింపినా వారి గెలుపు కోసం పూర్తిస్థాయిలో పనిచేస్తానని ఆయన తెలిపారు. పార్టీ సిఫారసు చేసిన జాబితాలో ఆయన పేరు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఒకవైపు బొంతు రామ్మోహన్ ఇలా ప్రకటించగా, మరోవైపు టికెట్ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్న నవీన్ యాదవ్‌పై క్రిమినల్ కేసు నమోదైంది.దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో జూబ్లీహిల్స్‌కు ఉప ఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా గోపీనాథ్ సతీమణి సునీతను ఇప్పటికే ప్రకటించింది. కాంగ్రెస్ నుంచి బొంతు రామ్మోహన్, నవీన్ యాదవ్‌లతో పాటు సీఎన్ రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో, కాంగ్రెస్ అధిష్టానం జూబ్లీహిల్స్ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. నవంబర్ 11న పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు జరగనున్న ఈ ఉప ఎన్నికకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది.

## సుజాతనగర్ మండలంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సిపిఎం సిద్ధం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7 (మనవార్త ప్రతినిధి)**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 7:**సుజాతనగర్ మండల పరిధిలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో సిపిఎం పార్టీ బలంగా పోటీకి సిద్ధమవుతోందని మండల సిపిఎం నాయకుడు వీర్ల రమేష్ తెలిపారు.ప్రజల్లో సిపిఎం పార్టీకి ఉన్న మంచి పేరు, పార్టీ కార్యకర్తల్లో ఉన్న ఉద్యమస్ఫూర్తి ఈ ఎన్నికల్లో విజయానికి దోహదం చేస్తుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. గ్రామస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం నిరంతరం కృషి చేస్తోందని, ఈ విశ్వాసమే ప్రజలు మరోసారి తమకు అనుకూలంగా తీర్పు ఇవ్వడానికి కారణం అవుతుందని తెలిపారు.మండలంలో అన్ని స్థానాలకు పార్టీ తరఫున బలమైన అభ్యర్థులను సిద్ధం చేస్తున్నామని, ప్రజా అభిమతాన్ని గెలుచుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని వీర రమేష్ పేర్కొన్నారు. ఎన్నికల వాతావరణం సిపిఎం పక్షాన మారుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## 'పాలలో చంద్రుడి దర్శనం'



**మల్యాల, అక్టోబర్ 07(మన వార్త ప్రతినిధి)**
కోజాగర పౌర్ణమిని పురస్కరించుకొని మల్యాల శ్రీ భక్త మార్కండేయ దేవాలయ ఆవరణలో సోమవారం కౌముది పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి కృష్ణకాంత్ లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం పాత్రలో ఉన్న పాలలోకి చంద్రుడిని ఆహ్వానించి పూజలు చేశారు. పూజల అనంతరం భక్తులు పాలలోని చంద్రున్ని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బోడ గోవర్ధన్, బండారి అశోక్, రాగుల రవీందర్, ఆకుల శంకర్, దూస దేవరాజాం, భోగ రాజు, బొట్ల రాజేశం తదితరులు ఉన్నారు.

## న్యాయమూర్తి పై దాడిని సుప్రీం కోర్టు పై దాడిగా పరిగణించాలి



**జహీరాబాద్, అక్టోబర్ 7 (మన వార్త):** సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడిని, సుప్రీం కోర్టు పై దాడిగా పరిగణించాలని లా విద్యార్థి, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు మీడియాతో అన్నారు. భారతదేశం లోనే అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీం కోర్టు న్యాయ స్థానం న్యాయమూర్తి పై దాడి జరగడం దేశ ప్రజా స్వామ్యానికి, ప్రజలకు సిగ్గు చేటని అన్నారు. గవాయ్ పై దాడికి యత్నించిన న్యాయవాది పై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా శిక్ష వేయించి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పార్టీ ఆదేశిస్తే జెడ్పీటీసీ కి పోటీ చేసి గెలుస్తా...



**-జట్గొండ మారుతి...**
**జహీరాబాద్, అక్టోబర్ 7 (మన వార్త):** బిఆర్ఎస్ పార్టీ ఆదేశిస్తే న్యాల్కల్ మండల్ జెడ్పిటిసి స్థానానికి పోటీ చేస్తానని మల్గి మాజీ సర్పంచ్, బిఆర్ఎస్వీ నాయకులు జట్గొండ మారుతి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం, జహీరాబాద్ నియోజకవర్గం నాయకుల ఆశీర్వాదంతో గతంలో సర్పంచిగా ప్రజలకు సేవలందించా నని, అదే విధంగా ఇప్పుడు కూడా పార్టీ కోరితే, న్యాల్కల్ జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి, ప్రజలకు సేవలు చేస్తూ, బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మారుతి మీడియాతో అన్నారు. పార్టీ కార్యక్రమాల లో, ప్రజా కార్యక్రమాల లో క్రియాశీల కార్యకర్తగా ఉంటూ, గత ఎన్నికల్లో మల్గి గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గుర్తు చేశారు. న్యాల్కల్ మండల్ జెడ్పిటిసి స్థానం బీసీ జనరల్ కు కేటాయించడంతో పార్టీ అధిష్టానం తనకు టికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమరజీవి కొమరం భీమ్ స్ఫూర్తిగా మనము సేవ చేయాలి



**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్...**
**భద్రాచలం టౌన్, అక్టోబర్ 07, మన వార్త ప్రతినిధి.**
మారుమూల గిరిజన గూడేలలో నివసిస్తున్న ఆదివాసీల హక్కుల సాధన కోసం పోరాడిన మహనీయుడు, జల్ జంగిల్ జమీన్ నినాదంతో నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రాణాలు అర్పించిన పోరాట వీరుడు అమరజీవి కొమరం భీమ్ అని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఐ.టి.డి.ఏ. సమావేశ మందిరంలో కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ప్రసంగిస్తూ, ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజన ఉద్యమ నాయకుడు కొమరం భీమ్ 1901 అక్టోబర్ 22న ఆసిఫాబాద్ తాలూకా, సంకెపల్లి గ్రామంలో జన్మించి, గోండు తెగకు చెందిన వారయిన చిన్నూ, సోంబాయి దంపతుల కుమారుడని వివరించారు. నిజాం పాలనలో గిరిజనులపై జరిగిన అన్యాయాలకు వ్యతిరేకంగా "జల్ జంగల్ జమీన్" (భూమి, అడవి, నీరు మాదే) అనే నినాదంతో గిరిజనులను ఐక్యపరచి ఆయుధ పోరాటం నడిపారని చెప్పారు. అడవిని జీవనోపాధిగా చేసుకున్న గిరిజనులపై విధించిన సుంకాలు, జమీందార్ల దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడిన భీమ్ 1940 అక్టోబర్ 27న జోడేఘాట్ అడవుల్లో వీరమరణం పొందారని ఆయన గుర్తుచేశారు. కొమరం భీమ్ జీవితం గిరిజనులకు హక్కుల సాధనలో స్ఫూర్తిగా నిలిచిందని, ఆయన ఆదర్శాలను అనుసరిస్తూ ఐటిడిఏ కార్యాలయానికి వచ్చే గిరిజనులకు సేవచేయడం తమ బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ డైరెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్) పదవిని స్వీకరించిన అశోక్



**భద్రాచలం టౌన్ అక్టోబర్ 7, మన వార్త ప్రతినిధి.**
ఐటిడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ ను డిప్యూటీ డైరెక్టర్ (ట్రైబల్ వెల్ఫేర్) పదవిని స్వీకరించిన అశోక్, మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పి.ఓ. బి. రాహుల్, గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆశ్రమ పాఠశాలలు, వసతిగృహాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, సమయానుకూలంగా విద్యా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అలాగే ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పథకాలు సమర్థవంతంగా అమలయ్యేలా చూసి, వసతి సౌకర్యాలను మెరుగుపరచాలని డి.డి.కి సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం భద్రాచలంలో శబరి స్మృతి యాత్ర



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 7, మన వార్త ప్రతినిధి.**
**-శబరి స్మృతి యాత్రలో ఆదివాసీల భక్తి ఉత్సాహం...**
**-శోభయాత్రలో పాల్గొని తరించిన తెలుగు రాష్ట్రాల ఆదివాసీలు...**
**- గిరిప్రదక్షణ, నగర యాత్రలో ఆదివాసీ సంప్రదాయ నృత్యలు వాయిద్యాలతో రామయ్య యాత్ర...**
శ్రీరామచంద్రుని క్షేత్రమైన భద్రాచలంలో శబరి స్మృతి యాత్ర ఆధ్యాత్మిక భక్తివిశేషాలను అడుగడుగునా నింపింది. ఈ యాత్రలో అశ్వారావుపేట, జూలూరుపాడు, చర్ల మండలాలతో పాటు పొరుగు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూనవరం, వి. ఆర్. పురం మండలాల నుండి వందలాది ఆదివాసి భక్తులు భారీగా తరలి వచ్చారు. అధికారులు వీరి రాకకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ప్రయాణ సౌకర్యాలను కల్పించారు. తమ సంప్రదాయానుసారం పండ్లు, పుష్పాలను భక్తి భావంతో శ్రీ సీతారామచంద్రుల వారికి సమర్పించిన ఆదివాసీలు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. పట్టణ వీధుల్లో శోభాయాత్ర నిర్వహించబడగా, ఆ యాత్రలో ఆదివాసీ కళాకారులు తమ సాంప్రదాయ వాయిద్యాలతో జై శ్రీ రామ్ నామసంకీర్తనలతో భక్తోత్సాహాన్ని పలకరించారు. ఈ శోభాయాత్ర రామనామ స్మరణతో మారుమ్రోగి భద్రాచల పట్టణానికి ఆధ్యాత్మిక వాతావరణాన్ని తీసుకువచ్చింది. తదనంతరం భక్తులు శ్రీ స్వామివారి నిత్యకల్యాణ మహోత్సవంలో పాల్గొనికొని తరించారు. భక్తులు రామయ్య దయామృతాన్ని ఆస్వాదించి ఆనందభాష్పాలతో తిరిగి బయలుదేరిన దృశ్యాలు భక్తి మయ వాతావరణాన్ని మరింత ఉత్కృష్టం చేశాయి.ఐ. టి. డి.ఎ. ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ మాట్లాడుతూ, ఆదివాసి అనుభూతిలో శబరి ఒక గిరిజన యువతి. చిన్నతనం నుండి అడవిలో సంప్రదాయ జీవనం సాగించింది. వన్యజీవుల్లో శ్రీరాముని ఆరాధనకు అగ్రజన్మ అనిపించుకుంది. శబరి, గుహుడు, దమ్మక్క మొదలగు వారు రాముని సేవలో తరించారు. ఆదివాసిలో సాధారణంగా కనిపించే సాదాసీదా మనసు, స్వచ్ఛమైన మనోభావాలు, మహిమాన్వితమైన ఆత్మభావనలకు ప్రతిబింబం అని పేర్కొన్నారు. శబరి దినచర్యలో అడవి పండ్లు సేకరిస్తుంది. వాటిలో రుచిచూచి మంచి వాటిని మాత్రమే రాముని కోసం అందిస్తుంది. ఆదివాసి నిబద్ధత మానవీయత్వం శబరి పాత్ర ద్వారా ఆదివాసి సంస్కృతిలో కోరికలేక జీవనశైలి, భక్తిలో నిరాడంబరత, తద్వారా భగవత్ సాన్నిధ్యం పొందటానికి గుణాలను తెలియజేస్తుంది. వేద విద్య, ఆచారాలు



అలవడని సామాన్య మానవులు కూడా, ప్రేమ, నిస్వార్థానురాగం ద్వారా పరమాత్మను అనుభవించగలరని ఆమె జీవిత కథ చెప్పిన సందేశం అని తెలిపారు.కార్యనిర్వహణ అధికారి దామోదర్ మాట్లాడుతూ, రామాయణంలోని శబరి కథను ఆదివాసి సమాజంలో మానవత్వానికి, సమానత్వానికి గొప్ప చిహ్నంగా ప్రస్తావించాలి. సమాజంలో అందరికీ ఆహ్వానం పలికే స్వభావం, తాను చేసేది ఎంత చిన్నదైనా విశిష్ట ధర్మంగా భావించటం ఆదివాసి సంస్కృతిలో అత్యంత ముఖ్యమైన అంశం. రామాయణంలో శబరి పాత్ర ఆదివాసి జీవితం, వారిలోని మానవతా విలువలు, ఆత్మీయతను అడుగడుగునా ప్రతిబింబిస్తుంది. శబరి వనవాసులలో దర్శించబడ్డ గొప్ప మాతృమూర్తి. సమకాలీన సంఘంలో ఆదివాసిల పాత్రను వెలుగులోనికి తీసుకువచ్చేందుకు శబరి కథ అత్యుత్తమ ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం, వివిధ శాఖల అధికారులు భక్తులు పాల్గొని తరించారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ చేర్మెన్ గా పూదరి రేణుక..



**జమ్మికుంట, అక్టోబర్ 07( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చేర్మెన్ గా పూదరి రేణుక ను గౌడ కులస్తులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జమ్మికుంట పట్టణం, పాత జమ్మికుంట, కేశవపురం, మాచనపల్లి, మోత్కులగూడెం, కొత్తపల్లి,పెద్దంపల్లి, రంగమ్మపల్లి, జగ్గయ్యపల్లి గ్రామాలకు సంబందించిన గౌడ సోదరులు పుదరి రేణుక ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షులు గా పూదరి శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులుగా గట్టు శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులుగా పెరుమండ్ల సుదర్శన్,దోనకంటి రమేష్,బండి చంద్రమౌళి, బొంగోని పరశురాములు,మోత్కూరి ఓదెలు,గాజుల శ్రీధర్, బండి వెంకటేశ్వర్లు, మోత్కూరి చంద్రమోహన్, గాజుల శ్రీనివాస్, తాళ్లపల్లి శ్రీధర్,దొనకంటి కృష్ణ, రంగు రమేష్,నారండ్ల సురేష్, గట్టు భద్రయ్య, పచ్చిమట్ల మొగిలి, సురువు సంపత్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నా నియామకానికి సహకరించిన గౌడ సోదరులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలుపుతున్నానని చైర్మెన్ గా ఎన్నికైన పూదరి రేణుక శివకుమార్ గౌడ్ తెలిపారు.

## రాయబారపు కుటుంబాని పరిమర్శించిన టీపీసీసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి



**వెంకటాపూర్ అక్టోబర్7 మన వార్త ప్రతినిధి**
వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన రాయబారపు అరుణ్ కుమార్ ఇటీవలే మరణినిచగ వారి కుటుంబాన్ని పరామర్శించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి వారితోపాటు వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ లక్ష్మీదేవి పేట ఎంపీటీసీ బానోత్ భాస్కర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండా తిరుపతి. సీనియర్ నాయకులు.వసిం మహమ్మద్ బండ్ల రాజయ్య. చిర్ర వీరస్వామి అల్లం ఓదెలు తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్



**-రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7( మనవార్త ప్రతినిధి)**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయాన్ని సందర్శించినారు.ముందుగా కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఎస్పీ కి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు.సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్ సబ్ డివిజన్లోని ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎటువంటి నేరాలు జరగకుండా ప్రతి ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిత్యం అవగాహన కల్పించాలని తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.సమస్యాత్మక వ్యక్తులను గుర్తించి వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.భాధితులకు అండగా ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ భాద్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు.అనంతరం డిఎస్పి కార్యాలయ పరిసరాలను పరిశీలించి,అక్కడ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## వాల్మీకి జయంతి వేడుకలు...




**గంభీరావుపేట .అక్టోబర్ 7 మనవార్త ప్రతినిధి.**
గంభీరావుపేటమండల కేంద్రంలోనీ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున వాల్మీకి జయంతి వేడుకలు సందర్భంగా వాల్మీకి సంఘ సభ్యులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగాజయంతివేడుకలునిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు మండ్ల బాలరాజు, ఉపాధ్యక్షులు మండ్ల రాములు మరియు లక్ష్మణ్ , భాను, స్వామి, నారాయణ, పెంటయ్య, నవీన్, రవి, శ్రీనివాస్, నరసయ్య, సాకేత్, దినేష్, ఎల్లవ్వ, రవి, శ్రీనివాస్, కిష్టయ్య , తో పటు పలువురుసంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రధాన న్యాయ మూర్తి పై దాడి హేయమైన చర్య..

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పోటీకి సిద్ధం...**
**-మిల్కూరి వాసుదేవరెడ్డి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి...**



**జమ్మికుంట, అక్టోబర్ 07( మన వార్త ప్రతినిధి):** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) బిఆర్ గవాయ్ పైన ఓ మతోన్మాది షూ విసిరే ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన సైదాబాద్ గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ మతోన్మాది రాకేష్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని,వెంటనే అరెస్టు చేసి దేశ ప్రజలకు ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ శక్తులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.భారత చరిత్రలో ఇది చీకటి రోజు అని అన్నారు.సనాతనం పేరుతో జరిగే దాడులను భారత సమాజం సహించదన్నారు.ప్రధాన న్యాయమూర్తి పైన దాడి మాత్రమే కాదు, రాజ్యాంగంపై జరిగిన దాడి అన్నారు. సమిష్టిగా భారత సమాజం గవాయ్ కు సంఘీభావంగా,అండగా నిలవాలని కోరారు. ఈ బుద్ధిహీనమైన చర్య ఈ సమాజాన్ని ద్వేషం, మతోన్మాదం ఎలా ముంచెత్తాయో చూపిస్తుందని విమర్శించారు. ఈ చర్య దురదృష్టకరమని, ఖండించదగినదని, ఈ ఘటనను న్యాయవ్యవస్థపై దాడిగా పేర్కొన్నారు. ఈ ఘటన సాధారణంగా జరిగింది కాదని,స్వతంత్ర న్యాయవ్యవస్థపై జరిగిన బహిరంగ దాడిగానే పేర్కొన్నారు.దీనిని సహించలేమని, సమాజంలోని అన్ని వర్గాలు, ముఖ్యంగా న్యాయ సోదరభావం కలిగినవారు తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ఘటనను క్షుణ్ణంగా దర్యాప్తు చేయాలని, నిందితుడి వెనుక ఉన్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్ర జెండాకు ప్రజలు మద్దతుగా నిలవాలని, పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు . నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజులేని పోరాటం నిర్వహిస్తున్న సిపిఎం ఎర్ర జెండాకు ఎన్నికల్లో మద్దతు తెలిపి అత్యధిక స్థానాలను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు,మండల కార్యదర్శి శీలం అశోక్, కొప్పుల శంకర్, మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్, దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసోచ్చే శక్తులతో పని చేస్తాం



**మునగాల అక్టోబర్ 07(మన వార్త ప్రతినిధి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసోచ్చే శక్తులతో పనిచేస్తామని పనిచేస్తామని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు .మంగళవారం సిపిఐఎం మండల కమిటీ సమావేశం సిపిఐ ఎం పార్టీ సీనియర్ నాయకులు చందా చంద్రయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారం కోసం నీతి నిజాయితీగా పనిచేసే వాళ్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో బలపర్చి గెలిపించాలని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే యోచనను సిపిఐఎం స్వాగతిస్తుందన్నారు. ప్రజాస్వామ్య హక్కులను రాజ్యాంగ హక్కులను బిజెపి హరిస్తోందని ఈ స్థానిక సంస్థల ఎన్నికలో బిజెపిని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు,మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జె విజయలక్ష్మి, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు వీ వెంకన్న, డి స్టాలిన్ రెడ్డి, ఎస్ పిచ్చయ్య, బి ఉపేందర్, జె కొండారెడ్డి, డి జ్యోతి, వెంకట కోటమ్మ, బ్రహ్మం, ఎం గోపయ్య, ఎస్ నరసయ్య, మల్లారెడ్డి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొమరం భీమ్ స్ఫూర్తితో ఉద్యమించాలి టిఏజీఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య



**దుమ్ముగూడెం, అక్టోబర్ 7, మన వార్త ప్రతినిధి.** దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు సెంటర్‌లో కొమురం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. జోడేఘాట్ (ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా)లో 1940లో నిజాం సైన్యాలు దారుణంగా హత్య చేసిన వీరుడిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సమావేశంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ,“నిజాం నవాబ్ దమనానికి వ్యతిరేకంగా ఆదివాసీల హక్కుల కోసం ఆయుధ పోరాటం చేసిన మహనీయుడు కొమరం భీమ్. ‘జల్, జంగిల్, జమీన్ హమారా హై’ అనే నినాదాన్ని ఆయనే ఇచ్చి ఆదివాసీ సమాజాన్ని చైతన్యవంతం చేశారు,” అని పేర్కొన్నారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ, “భవిష్యత్తులో ఆదివాసీ ప్రాంతాలలో స్వయం పాలన కౌన్సిళ్ల ఏర్పాటు, గ్రామాల స్థాయిలో ‘మా ఊరిలో మా రాజ్యం’ కార్యక్రమాలు చేపట్టి కొమరం భీమ్ ఆశయ సాధన దిశగా కృషి చేయాలి. అడవి బిడ్డల హక్కుల రక్షణ మనందరి బాధ్యత,” అని పిలుపునిచ్చారు. ఆనాటి కొమరం భీమ్ పోరాటం వల్లే నేడు ఆదివాసీలకు లభిస్తున్న రాజ్యాంగ హక్కులు సాకారమయ్యాయని ఆయన గుర్తుచేశారు. “ఆయన ఆశయ సాధన కోసం ఐక్యంగా పోరాడటం కొమరం భీమ్‌కు నిజమైన నివాళి అవుతుంది” అని కారం పుల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, కొమరం చంటి, మడకం జోగారావు, సోయం కృష్ణమూర్తి, నరసింహారావు, చిట్టిబాబు, సోందే ఎర్రయ్య, కుర్సం ముద్దరాజు, కుర్సం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాగును తలపిస్తున్న ప్రధాన రహదారి



**మునగాల అక్టోబర్ 07 (మన వార్త ప్రతినిధి)** మునగాల మండలం రేపాల నుంచి నరసింహులగూడెం వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. కొన్ని రోజులుగా రోడ్డుపై మురుగునీరు నిలిచి ఉండడంతో,వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు.నీరు నిలువ ఉండటం వల్ల జ్వరాల బారిన పడ్డామని స్థానికులు వాపోయారు.నీరు నిల్వ ఉండడం వల్ల దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు.వెంటనే సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకొని మురుగు నీటిని తొలగించి శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపించాలని స్థానిక ప్రజలు అధికారులను కోరారు.

## చేగుంట సొసైటీ చైర్మన్ రఘురాములు ను సన్మానించిన మెడికల్ అసోసియేషన్ సభ్యులు...



**చేగుంట అక్టోబర్ 7 ( మన వార్త ప్రతినిధి )** మెడికల్ అసోసియేషన్ సభ్యులు అయిత రఘురాములు చేగుంట సహకార సంఘం అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనందున మెడికల్ అసోసియేషన్ సభ్యులు చేగుంట, నార్సింగి, చిన్న శంకరంపేట్ ఉమ్మడి మండలాల మెడికల్ అసోసియేషన్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి, తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ మరియు మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు తొడుపునూరి రాజు ఆదేశాల మేరకు ఉమ్మడి మెడికల్ అసోసియేషన్ సభ్యులు మరియు చేగుంట సహకార సంఘం ( సొసైటీ) అధ్యక్షులుగా రెండవసారి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అయిత రఘురాములు ను మంగళవారం చేగుంట mandala కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, గోపాల్, డాక్టర్ రమేష్, కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, సత్యం, ఆంజనేయులు, శ్రీనివాస్, మధు, లక్ష్మణ్, ప్రకాష్, అఖిల్, భాస్కర్, రమేష్, రమణ, మధు, బొమ్మ కృష్ణమూర్తి, సోమరాజు, శేఖర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## షీ టీమ్స్ సైబర్ నేరాలపై అవగాహన




**కోదాడ అక్టోబర్ 07(మన వార్త (ప్రతినిధి)** సూర్యాపేట ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు కోదాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని భారత్ పబ్లిక్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు షీ టీమ్స్,సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ.. మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నెంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు.”టీ సేఫ్” యాప్ పై మహిళలు అవగాహన కలిగియుండాలని అన్నారు.వ్యక్తిగత సమాచారం,బ్యాంకు వివరాలు,ఏటీఎం పిన్ నెంబర్లు,సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మంత్రిప్రగడ శ్రీధర్ బాబు, షి టీమ్ సిబ్బంది కవిత, సాయి జ్యోతి, నాగేంద్ర బాబు, విద్యార్థి విద్యార్థినులు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయనిలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే



**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిఎంహెచ్వో జయలక్ష్మి...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7( మన వార్తా (ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అక్టోబర్ 7 ఆశా డే సందర్భంగా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఎస్. జయలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. జయలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాలో నవజాత శిశు మృతితరాన్ని తగ్గించడానికి ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి గర్భవతిని త్వరితంగా నమోదు చేయాలని, అలాగే ప్రతి గర్భవతికి తప్పనిసరిగా నాలుగు ప్రాసవ ముందస్తు తనిఖీలు.ఎచ్చీఎల్సీ పరీక్ష చేయించాలన్నారు.ఇది వైద్యాధికారులు ఫ్రంట్‌లైన్ వర్కర్లు కలిసి నిర్వహించాల్సిన బాధ్యత అని స్పష్టం చేశారు.అలాగే, ప్రస్తుత కాలంలో వెక్టర్ వ్యాధులు (దోమల ద్వారా వచ్చే వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి గ్రామంలో డ్రై డే నిర్వహించాలి ప్రజల్లో జాగ్రత్తలు, అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో వైద్య అధికారి డా. ప్రియాంక ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య పరీక్షల శిబిరం విద్యానగర్ కాలనీలో



**భద్రాద్రి జిల్లా కొత్తగూడెం, (మన వార్త ప్రతినిధి): అక్టోబర్ 7:** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు, సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పర్యవేక్షణలో విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ పరిధిలో అక్టోబర్ 8 బుధవారం ఉదయం 10 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించబడనుంది. శిబిరంలో ఊపిరితిత్తుల సమస్యలకు సంబంధించిన ఎక్స్‌రేలు, రక్తపరీక్షలు నిర్వహించనున్నారు. ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామపంచాయతీ సెక్రటరీ విజ్ఞప్తి చేశారు. అలాగే, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారూ శిబిరంలో పాల్గొని పరీక్షలు చేయించుకోవచ్చని ఆయన తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం..



**కరీంనగర్,అక్టోబర్ 07( మన వార్త ప్రతినిధి):** బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్ మరియు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు.బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ ఆధ్వర్యంలో మంగళవారం కోర్టు చౌరస్తా లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికుండ విక్రమ్ గౌడ్ మరియు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పూలమాలవేసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం విక్రం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలమంతా గత 22 నెలలుగా పోరాటం చేసి సాధించుకున్న 42 శాతం రిజర్వేషన్ల చట్టాన్ని గవర్నర్ ఆమోదించాలని,ఈ రిజర్వేషన్లను అడ్డుకుంటే రాష్ట్రంలో అగ్గి రాజేస్తం అని 42 శాతం రిజర్వేషన్లు ఇది బీసీలకే కానీ ఇది ఎవరికి ఇచ్చే బిక్ష కాదని విక్రమ్ గౌడ్ హెచ్చరించారు. రెడ్డి సంఘం నేతలు అడుగడుగునా అడ్డుకుంటున్న విషయం మీకు తెలియనిది కాదు, ఇలాంటి సమయంలో బీసీలను 42 శాతం రిజర్వేషన్ లు రక్షించుకోవడానికి క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమానికి పూనుకోవాల్సిన అవసరం ఏర్పడింది, రెడ్డి సంఘం వారు వేసిన రిజర్వేషన్ల వ్యతిరేక పిటిషన్ ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో విచారణకు రానున్నది, కావున ఈ అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని బీసీ జాతినీ అవమానిస్తూ, మనకు రావాల్సిన రాజ్యాంగబద్ధమైన వాటను అడ్డుకుంటున్న రిజర్వేషన్ వ్యతిరేకులకు బుద్ధి చెప్పడానికి మన జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలలో మన మహనీయులైన మహాత్మ జ్యోతిబాపూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాల వద్ద శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని బీసీ ఉద్యమ నేత బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శీను పిలుపునిచ్చారని తెలిపారు.ఆయన పిలుపు మేరకు మంగళవారం మహాత్ముల విగ్రహాలకు వినతి పత్రాన్ని అందించి శాంతియుతంగా నిరసన తెలిపినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎన్నం ప్రకాష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి,యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్,రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరశురామ్ గౌడ్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, రాష్ట్ర ప్రచారకర్త జి ఎస్ ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల అంజయ్య గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ కాయతోజి బ్రహ్మచారి, గంగిపల్లి అరుణ , దేవరకొండ సంతోషిని,బోయిని ప్రశాంత్,బియ్యం తిరుపతి మరియు బీసీ సంక్షేమ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కోడ్ పోలీసుల విస్తృత తనిఖీలు

**-ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు...**
**-కొత్తకోట సీఐ రాంబాబు**



**పెబ్బేరు. అక్టోబర్07 (మన వార్త ప్రతినిధి)**తెలంగాణలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో పెబ్బేరు పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎక్కడికక్కడ వాహనాలు తనిఖీలు చేస్తూ పెబ్బేరు పట్టణంలో పోలీసు వారి చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. కొత్తకోట సీఐ రాంబాబు పర్యవేక్షణలో ఎస్ఐ యుగంధర్ రెడ్డి,దివ్య రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీలు చేశారు. ఎటువంటి ఆధారాలు లేని బంగారం,రూ. 50వేలకు మించి డబ్బులు తీసుకువెళితే ఆధారాలు చూపించాలన్నారు. ఆధారాలు చూపకపోతే డబ్బును స్వాధీనం చేసుకుంటామని తెలిపారు.సరైన పత్రాలు చూపాలని,ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కొత్తకోట సీఐ రాంబాబు హెచ్చరికలు జారీ చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ సృజన...



**నార్సింగి సెప్టెంబర్ 7 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండల కేంద్రంలో ఎస్సై సృజన ఆధ్వర్యంలో మంగళవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో భాగంగా రోడ్డు భద్రతను కాపాడేందుకు,నిబంధనల ఉల్లంఘనలను గుర్తించేందుకు చేపట్టినట్లు తెలిపారు. వాహన దారులకు సరైన పత్రాలు ఉన్నాయా, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ ధరించారా అనే విషయాలు ఈ తనిఖీల్లో పరిశీలించారు.ప్రజలకు ఎటువంటి అనుమానిత వ్యక్తులు,వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీస్ లకు సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ సృజన మాట్లాడుతూ ధరించాలని ఫోర్ వీలర్ వాహనదారులు సీటు బెల్టు ధరించాలని ఆమె తెలిపారు. అనుమానిత వాహనాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంట పెట్టుకోవాలని ఆమె సూచించారు.

## పురుగుల మందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తం మృతి...



**చేగుంట అక్టోబరు 7 ( మన వార్త ప్రతినిధి)** పురుగుల మందు సేవించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన చేగుంట సంఘటన మండల పరిధిలోని పొలంపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రమేష్ (32) వ్యవసాయం కోసం అప్పులు చేశాడు. ఈ విషయమై భార్యాభర్తలకు తరచుగా గొడవలు పడుతుండేవారు. ఈనెల 4న మధ్యాహ్న గుర్తుతెలియని పురుగుల మందు తాగారు. గమనించిన కుటుంబ సభ్యులు రమేష్ ను చికిత్స నిమిత్తం గాంధీ హాస్పిటల్ తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతునికి భార్య మమత 12 సంవత్సరాలలోపు ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గంజాయి నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తున్నాం



**కోదాడ అక్టోబర్ 07(మన వార్త ప్రతినిధి)**
సూర్యాపేట జిల్లాలో గంజాయి రవాణా సరఫరా వినియోగము అమ్మకాలపై జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన నిగా ఉంచి దీని నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తున్నాము. జిల్లాలో విస్తృతమైన పోలీసు తనిఖీలు నిర్వహిస్తున్నాం.గత నెల 23వ తేదీన కోదాడ పట్టణ పరిధి జాతీయ రహదారి వెంబడి సుమారు 110 కేజీల గంజాయిని గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లారు దీనిని గుర్తించిన కోదాడ పట్టణ పోలీసులు స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగినది. ఈ దర్యాప్తులో భాగంగా నిందితులను గుర్తించడం కోసం 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగినది, సాంకేతిక ఆధారాలు, సిసి ఫుటేజి, నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం రోజున కోదాడ పట్టణ పోలీసులు పట్టణ పరిధి జాతీయ రహదారిపై కట్టకొమ్ముగూడెం ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసును గమనించి అనుమానాస్పదంగా పారిపోతున్న కారును వెంబడించి పట్టుబడి చేయడం జరిగినది. ఇందులో ఏ 1 కణం రమేష్ ఉండగా అతని వద్ద 10 కేజీల గంజాయిని స్వాధీనపర్చుకోవడం జరిగినది, ఇతని ఒప్పుకోలు ప్రకారం ఏ2 నిందితుడు చాపల అశోక్, ఏ3 చాపల ఎరకమ్మ లను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేయగా గత నెలలో కోదాడ పట్టణ పరిధిలో 110 కేజీ ల గంజాయిని వదిలేసి వెళ్లినట్లు ఒప్పుకున్నారు. జిల్లా పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నందున దొరుకుతామనే భయంతో పడివేసి పారిపోయినట్లు ఒప్పుకున్నారు. ఈ కేసు త్వరితగతంగా ఛేదించడంలో ప్రతిభ కనపరిచిన కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ శివ శంకర్, సి సి ఎస్ ఎస్ ఐ హరిక్రిష్ణ, కోదాడ పట్టణ ఎస్సై హనుమనాయక్, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, కానిస్టేబుల్ యన్.యల్లారెడ్డి, జి.సతీష్, యం.వెంకటేశ్వరులు, కె.రాంబాబు, ఎస్కే. ఫరీద్ సిబ్బంది మరియు ఐటి కోర్ స్టాఫ్ ను సూర్యాపేట జిల్లా ఎస్పీ రివార్డ్ తో అభినందించారు.

## జాతీయ సదస్సులో హాజరైన మెదక్ జిల్లా తపస్ ప్రతినిధులు...




**చేగుంట ,సెప్టెంబరు 7 ( మన వార్త ప్రతినిధి )** అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షణిక్ మహా సంఘ్ ఆధ్వర్యంలో రాజస్థాన్ రాష్ట్రం లోని జైపూర్ లో అక్టోబర్ 5 నుండి 7వా తేదీ వరకు జామ్ డోలిలోని కేశవ విద్యా పీఠంలో నిర్వహించిన జాతీయ విద్యా సదస్సులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎల్లం , జిల్లా ప్రధాన కార్యదర్శి లు లక్ష్మణ్ ,మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విధానం (ఎం ఈ పి) 2020, సిపిఎస్ రద్దు,ఎస్జీటీ ఉపాధ్యాయులకు యం. ఎల్. సి. ఓటు హక్కు, టెట్ మినహాయింపు, జి ఓ 317, విద్యారంగం లో నూతన ఆవిష్కరణలు మరియు ఉపాధ్యాయుల సమస్యల పై పలు తీర్మానాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటస్వామి, తిరునగిరి నర్సింలు, రాజేశ్వర్ లు మెదక్ డివిజన్ ఇంచార్జ్ మార్గం రాజు సభ్యులు మల్లేశం, మధుమోహన్, సిద్ధూ, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 లో విజయం సాధించిన శివమని ని సన్మానించిన వివేకానంద కళాశాల యాజమాన్యం



**చేవెళ్ల: అక్టోబర్ 7 మన వార్త ప్రతినిధి.**
గ్రూప్ 2 విజేత శివమణిని సన్మానించిన వివేకానంద కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి, డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి మరియు అధ్యాపకులు.వివేకానంద కళాశాల యాజమాన్యం. శివమణికి ఇంటర్మీట్లో విద్యను బోధించిన గురువులతో సన్మానం 2016 - 2018 కళాశాలలో సిఇసి గ్రూప్ చదివి ఇంటర్లో ఉత్తమ మార్కులు సాధించి రంగారెడ్డి జిల్లా టాపర్గా నిలవగా. రాష్ట్ర ర్యాంకులో 7వ స్థానం సాధించారు. గ్రూప్ 2 సాధించడం మాకు కళాశాలకు ఎంతగానో సంతోషంగా ఉందని ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి అన్నారు శివమణి తల్లి లేకపోవడంతో ఆర్థిక కష్టాలు ఎదుర్కొని చదివే లక్ష్యంగా పెట్టుకుని మొయినాబాద్ మండలం నక్కలపల్లి గ్రామం నుండి గ్రూప్ 2 విజేతగా నిలబడ్డాడు. విద్యార్థులందరూ కూడా మంచి చదువును చదివి వివిధ రంగాలలోని విజేతగా గెలుపొందాలని కోరారు.

## దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి పొన్నం భాహిరంగ క్షేమాపణ చెప్పాలి..




**జమ్మికుంట, అక్టోబర్ 07( మన వార్త ప్రతినిధి):** మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ కించపరిచేలా మాట్లాడారని దానిని ఖండిస్తూ దళిత నాయకులు నిరశన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. నిరసనకు అనుమతి ఇవ్వాలని మంగళవారం పట్టణ సీఐ రామకృష్ణ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మీడియా సమావేశంలో సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ని మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాద లేకుండా దున్నపోతు అని దూర్భాలడటం ఇది రాష్ట్ర వ్యాప్తంగా దళిత జాతిని అవమాన పరిచినట్టే ఒక సహచర మంత్రి పై ఇలా మాట్లాటం సిగ్గుచేటు వెంటనే బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మా దళిత మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ కి బహిరంగ క్షేమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.హుజురాబాద్ నియోజకవర్గంలో ప్రతి దళిత నాయకులు పార్టీలకు అతీతంగా అందరు పాల్గొని నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మోలుగు దిలీప్, మంద రాజేష్,గాజుల భాస్కర్, పాతకాల రమేష్, కోలుగూరి నరేష్, ఎల్కపల్లి నాని, బండారి ప్రశాంత్, జక్కే ప్రేమ్, ఎర్ర సతీష్ తదితరులు పాల్గొన్నారు

## అపోలో టూబ్స్ పరిశ్రమ ముందు కార్మికుల సమ్మె...




**చేగుంట, సెప్టెంబరు 7 (మన వార్త ప్రతినిధి)**
చేగుంట మండలంలోని వడియారం గ్రామ శివారులోఉన్న అపోలో ట్యూబ్స్ లిమిటెడ్ కంపెనీ వద్ద బీఎంఎస్ యూనియన్ కార్మికులు మంగళవారం సమ్మె చేశారు. గత 14 సంవత్సరాలుగా విధుల్లో కొనసాగుతోన్న కొంతమంది కార్మికులను మాత్రమే పర్మనెంట్ చేశారని. పర్మనెంట్ అయిన కొంతమందిని వేరే రాష్టానికి బదిలీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 69 మంది తోటి కార్మికులు కలిసికట్టుగా ఏకమై అక్రమ బదిలీలను నిలిపివేయాలని నిరసన చేపట్టారు. అయినా యజమాన్యం స్పందించకపోవడంతో వారు సమ్మె చేపట్టారు. ఈ సమ్మెలో జనరల్ సెక్రటరీ కె. నర్సింలు, యూనియన్ సభ్యులు రాజ్ కుమార్, చవాన్ సురేష్, కుమార్, శ్రీనివాస్, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**దేవరకద్ర,అక్టోబర్07(మన వార్త ప్రతినిధి)**
వనపర్తి జిల్లా మదనాపురం మండలం వివిధ గ్రామాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రామాయణం రచించి ప్రపంచానికి తెలియజేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అంటూ ఈ సందర్భంగా గుర్తుచేశారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణ గ్రంథాన్ని రచించి లోకానికి పరిచయం చేసిన మహనీయుడని వారు కొనియాడారు.వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి పెద్దలు గుంటుపల్లి,సవరయ్య,తోకలి గోకరయ్య,వాల్మీకి అధ్యక్షుడు కావలి శ్రీనివాసులు,కె.దశరథం, పెద్దకొండన్న,టి.రవి,మేస్త్రి రాములు,కావలి అశోక్ కుమార్, బి. రాజు,మహేష్,ఎన్మనూర్, కురుమూర్తి ,విజయ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యకు పాల్పడిన నిందితుల అరెస్టు రిమాండ్ కు తరలింపు...



**రామాయంపేట అక్టోబర్ 7( మన వార్త ప్రతినిధి )**
చిన్న శంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో ఈనెల 6వ తేదీన జరిగిన యాదగిరి హత్య కేసును పోలీసులు చేదించారు, హత్యకు పాల్పడిన రాములు శ్యాములు ఎల్లములను మండలంలోని గవ్వలపల్లి చౌరస్తా వద్ద పట్టుకొని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు, ఈ సందర్భంగా రామాయంపేట సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ శాలిపేట గ్రామంలో ఈనెల 6వ తేదీ జరిగిన హత్యకు సంబంధించిన ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారు హత్య చేసినట్లు ఒప్పుకోవడం జరిగిందని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు.పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని యాదగిరి అనే వ్యక్తిని శాలిపేట గ్రామానికి చెందిన వరుసకు అన్నదమ్ములైనటువంటి రాములు, శ్యాములు ఎల్లం ముగ్గురు వ్యక్తులు హత్య చేశారని హత్యకు పాల్పడిన ముగ్గురిని అదుపులోకి తీసుకుని రిమాండ్ చేశామని డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో డిఎస్పి తో పాటు రామాయంపేట సిఐ వెంకటరాజ గౌడ్ ఉన్నారు.

# ఆధార్ కార్డు కష్టాలు తప్పేది ఎప్పుడు?

**ఆధార్ కార్డులో మార్పులు చేర్పుల కోసం పడికాపులు కాస్తున్న ప్రజలు...**

**నిజాంపేట అక్టోబర్ 7( మన వార్త ప్రతినిధి)** నిజాంపేట మండలంలో ఉన్నటువంటి వివిధ గ్రామాల ప్రజలకు ఆధార్ కార్డు కష్టాలు తప్పడం లేదు. నిజాంపేట నూతన మండలం ఏర్పడి 9 సంవత్సరాలు అవుతున్న ఆధార్ కార్డులో రామాయంపేట మండలం ఉండడంతో




మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఉమ్మడి రామాయంపేట మండలం ఉండడంవల్ల అప్పట్లో నిజాంపేట మండల ప్రజలందరికీ రామాయంపేట మండల పేరిట ఆధార్ కార్డులు జారీ చేయడం జరిగింది. అంతలోనే నిజాంపేట నూతన మండలం ప్రకటించడంతో అప్పటి ఆధార్ కార్డులో రామాయంపేట మండలం ఉండడం వల్ల మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.గతంలో ఆధార్ కార్డుల కొరకే ప్రతి గ్రామంలో తాత్కాలిక ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి మార్పులు చేర్పులు చేసేవారని ఇప్పుడు అలా చేయకపోవడంతో నిజాంపేట మండల ప్రజలు రామాయంపేట,దుబ్బాక,లేదా బీబీపేట,వెళ్లాల్సి పరిస్థితి నెలకొంది. నిజాంపేటలో తాత్కాలిక సబ్ ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసినప్పటికీ ఆధార్ సెంటర్ నిర్వాహకుడు రెసిడెన్షియల్ సర్టిఫికెట్ లేకుండా ఆధార్ కార్డు మార్పులు చేర్పులు చేయడం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.నిజాంపేట మండలానికి చెందిన వారిమై ఉండి నిజాంపేట మండలం పేరు మార్పించుకునేందుకు రెసిడెన్షియల్ ఎందుకని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. రెసిడెన్షియల్ సర్టిఫికెట్ కొరకు అప్లై చేసి రెండు మూడు రోజులు అవుతున్న సర్టిఫికెట్ రావడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ఆధార్ కార్డుకు సంబంధించి ప్రత్యేక చొరవతో లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూసేలా చర్యలు చేపట్టాలన్నారు.

# బహిరంగంగా క్షమాపణ చెప్పాలి...



**జమ్మికుంట, అక్టోబర్ 07( మన వార్త ప్రతినిధి):** దళిత సామాజిక ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ ను కించపరిచే విధంగా మాట్లాడిన పొన్నం ప్రభాకర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని దళిత నాయకుడు మంద రాజేష్ డిమాండ్ చేశారు.సహచర మంత్రి ని దున్నపోతా అని సంబోధించిన పొన్నం ప్రభాకర్ బే షరతుగా క్షమాపణ చెప్పాలని లేనియెడల తీవ్ర ఆందోళనలో చేస్తామని,మంత్రి పొన్నం ప్రభాకర్ ఎక్కడికి వచ్చినా దళిత సామాజిక వర్గం అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.


# ప్రణాళికాబద్ధంగా రాజన్న ఆలయ విస్తరణ పనులు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ఎం. హరిత..**

**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధిపై అధికారులతో సమీక్ష భీమేశ్వర ఆలయంలో పనుల పరిశీలన...**

**రాజన్న సిరిసిల్ల జిల్లా,అక్టోబర్ 07 (మన వార్త ప్రతినిధి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం విస్తరణ,అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం సమయానుకూలంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ హరిత శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.దర్శనానంతరం వేదపండితులు,అర్చకులు ఆశీర్వచనం చేయగా,ఆలయ ఈఓ ఎల్. రమాదేవి ప్రసాదం అందజేశారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న కట్టడాల కూల్చివేత పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.తదుపరి ఆలయ అతిథి గృహంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో ఆలయ విస్తరణ,అభివృద్ధి పనులపై ఆర్ ,రెవెన్యూ,మున్సిపల్,ఆలయ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.క్షేత్ర ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి ఆలయ విస్తరణ నమూనా,ప్రణాళిక వివరాలను కలెక్టర్‌కు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,"దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ దేవస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో విశేష అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాయి.భక్తుల సౌకర్యార్థం అన్ని మౌలిక వసతులు కల్పించాలనే లక్ష్యంతో పనులు సాగుతున్నాయి,"అని తెలిపారు.విస్తరణకు పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేయాలని,ప్రతి రోజూ జరుగుతున్న పనుల వివరాలను సమీక్షకు పంపాలని ఆదేశించారు.నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు."ప్రతి రోజు కీలకం. ఒక్కరోజు కూడా వృథా కాకూడదు.మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ముందు పనులు పూర్తయ్యేలా చూడాలి,"అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నెలలో శృంగేరి పీఠాధిపతుల రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని ఆమె సూచించారు...భీమేశ్వర ఆలయంలో పరిశీలన...అనంతరం కలెక్టర్ భీమేశ్వర ఆలయాన్ని సందర్శించి,భక్తుల సౌకర్యార్థం అభిషేకం,అన్నపూజ,కోడె క్యూలైన్,ప్రసాదం తయారీ విభాగం,నిత్య కళ్యాణ మండపం,సత్యనారాయణ వ్రత మండపం వంటి ప్రాంతాలను పరిశీలించారు.సమావేశంలో ఆర్ సీఈ రాజేశ్వర్ రెడ్డి,ఆలయ ఈఓ ఎల్.రమాదేవి,ఆర్కిటెక్ట్ సూర్య నారాయణ మూర్తి, ఆర్ ఈఈ నరసింహ చారి,మున్సిపల్ కమిషనర్ అన్వేష్,తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, వీటీఏడీఏ సెక్రటరీ అన్సార్,ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.





# దళితులపై వివక్ష తగ్గట్లేదు

**ఎమ్మార్పీఎస్ హనుమకొండజిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్ మాదిగ...**

**మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే క్షమాపణ చెప్పాలి...**

**ఎల్కతుర్తి అక్టోబర్ 07( మన వార్త ప్రతినిధి )** మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంత్రి లక్ష్మణ్ కు మాదిగ సామాజిక వర్గానికి తక్షణమే క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ మంగళవారం రోజున ఎల్కతుర్తి మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తన సహచర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌పై దున్నపోతు అంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆవేదన కలిగించాయని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను అంటే యావత్ మాదిగ సామాజిక వర్గాన్ని అవమానించినట్టేనని గద్దల సుకుమార్ మాదిగ తీవ్రంగా విమర్శించారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో బహుజనులంతా ఏకమై పొన్నం ప్రభాకర్‌ను బీసీ బిడ్డ అంటూ గెలిపించారని మంత్రి అయ్యాక ఆయనలో దొరల పోకడలు మొదలయ్యాయని మండిపడ్డారు. ఒక దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను దూషించడం, అవమానకరమైన పదజాలంతో మాట్లాడడం మాదిగ వర్గం గౌరవానికి భంగం కలిగించే చర్యగా ఆయన పేర్కొన్నారు.ఎల్కతుర్తి జంక్షన్‌లో సెంట్రల్ లైట్స్ ను ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు అక్కడ ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల కూడా వేయకుండా వెళ్లిపోవడం, పొన్నం ప్రభాకర్ అసలు స్వరూపాన్ని బహిర్గతం చేసిందని సుకుమార్ మాదిగ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అహంకారం మొదలైందా? దళిత నాయకులను అవమానించడం ద్వారా ఏ సందేశం ఇవ్వాలనుకుంటున్నారు?అని ప్రశ్నించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే అడ్లూరి లక్ష్మణ్‌కి యావత్ మాదిగ సామాజిక వర్గానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ మరియు మాదిగ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతాయని హెచ్చరించారు.సమాజంలో ఐక్యతను దెబ్బతీసే వ్యాఖ్యలు మంత్రికి తగవని, ప్రజల ఆశయాలను అవమానించే



# రాజన్నసిరిసిల్లలో అంగరంగ వైభవంగా శ్రీవెంకటేశ్వర స్వామి రథోత్సవం...



**రాజన్న సిరిసిల్ల,అక్టోబర్ 07 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో శరత్ పౌర్ణమి సందర్భంగా కలియుగ వైకుంఠ దేవుడైన శ్రీనివాసుని రథోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా జరిగింది.రథోత్సవాన్ని వీక్షించడానికి లక్షలాది మంది భక్తులు సిరిసిల్ల పురవీధుల్లో తండోపతండాలుగా తరలివచ్చారు.రథయాత్ర పురవీధుల గుండా కొనసాగుతున్నప్పుడు "గోవింద... గోవింద"నామస్మరణలతో సిరిసిల్ల పట్టణం మారుమోగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా ప్రముఖ న్యాయవాది చెక్కిళ్ల మహేష్ గౌడ్,పట్టణంలోని పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.భక్తుల ఉత్సాహం,ఆరాధనలతో సిరిసిల్ల పట్టణం భక్తిరసంతో కళకళలాడింది.

# ప్రధాన న్యాయమూర్తి పై దాడి నీ ఖండించిన సిపిఎం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7( మనవార్త ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాపాల్వంచ టౌన్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై సోమవారం మధ్యాహ్నం కోర్టులోనే రాజేష్ కిషోర్ అనే అడ్వకేట్ చెప్పు విసిరే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు ఈ చర్యను నిరసిస్తూ సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేసి మతోన్మాద దిష్టిబొమ్మని దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం జ్యోతి పట్టణ కార్యదర్శి పి తులసీరామ్ మాట్లాడుతూ గాంధీని చంపిన వారసులే మళ్లీ ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడి చేశారని దేశంలో ఆర్ఎస్ఎస్ మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని బిజెపి ప్రభుత్వ అండతో దాడులకి తెగబడుతుందని ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఇలాంటి చర్యల్ని తీవ్రంగా ఖండించాలని అన్నారు న్యాయమూర్తి పై దాడి న్యాయవ్యవస్థ పై దాడిగానే చూడాలని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే ఇలాంటి శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారం చేపట్టిన బిజెపి రాజ్యాంగ వ్యవస్థల్ని ధ్వంసం చేయాలని చూస్తుందని లౌకిక తత్వం ప్రజాస్వామ్యం రాజ్యాంగ పరిరక్షణకు ఎంతటి త్యాగానికైనా ప్రజలు సిద్ధపడాలని మతోన్మాదులను అడ్డుకొని తీరాల్సిన అవసరం ఉందని దీనికోసం సిపిఎం పార్టీ ముందుండి పోరాడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు వి సత్యవాణి పట్టణ కమిటీ సభ్యులు వింజ రాములు సీనియర్ నాయకులు కృష్ణమూర్తి బాస నారాయణ సోమలింగం రెహమాన్ మౌలానా బి కుమారి తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు...




**జమ్మికుంట, అక్టోబర్ 07( మన వార్త ప్రతినిధి):** ఎందరో మహనీయులు జన్మించిన పుణ్యభూమి భారత దేశమని, మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతామని మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్ అన్నారు. మంగళవారం మునిసిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయజ్ అధ్యక్షతన వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ వాల్మీకి గొప్ప రచయిత అని, అతను ఒకప్పుడు దొంగ నుండి, రచయితగా మారిన గొప్ప వాడని, అయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే.ఏ.వో రాజశేకర్ రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్,సానిటరి ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా దేశభక్తి ఉత్సాహం వెల్లివిరిసింది...




**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 7 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం "జల్,జమీన్,జంగిల్" నినాదంతో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి,గోండు గిరిజనుల హక్కుల కోసం ప్రాణాలు అర్పించిన మహావీరుడు కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆర్.శేఖర్ మాట్లాడుతూ,"కొమరం భీమ్ వంటి వీరుల త్యాగ స్ఫూర్తితోనే దేశ స్వాతంత్ర్యం సాధ్యమైంది.మంగళవారం కూడా కూడా ఆయన చూపిన మార్గంలోనే గిరిజన హక్కుల సాధన కొనసాగుతోంది"అని అన్నారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యు.రవీందర్ కార్యక్రమాన్ని ప్రారంభించి, భీముడి జీవిత చరిత్రను వివరించారు."అటవీ సంపదను కాపాడటం,గిరిజనుల భూములు,నీరు,అడవులపై హక్కుల సాధన కోసం భీముడు చేసిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయం"అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన నక్సలైట్ నాయకునికి రివార్డ్ అందజేసిన సిపి సన్ ప్రీత్ సింగ్

**హనుమకొండ అక్టోబర్ 07(మనవార్త ప్రతినిధి):** నిషేదిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి,సౌత్ బస్తర్,డివిజనల్ కమిటీ సభ్యుడు, దండాకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ కి చెందిన మంద రూబెన్,కన్నన్న,మంగన్న,సురేష్ 67.వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఎదుట మంగళవారం లొంగిపోయాడు.ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలు వెల్లడిస్తూ హన్మకొండ జిల్లా,హసన్ పర్తి మండలం,వంగపాడు గ్రామానికి చెందిన మంద రూబెన్,కన్నన్న,మంగన్న,సురేష్ 1979 సంవత్సరంలో కాజీపేటలోని ఆర్.ఈ.సిలో హాస్టల్ మెస్ విభాగంలో పనిచేస్తున్న సమయంలో రాడికల్స్ యూనియన్స్ నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలకు ఆకర్షితుడై మావోయిస్టు పార్టీమాజీ ప్రధాన కార్యదర్శి,ఒక్కప్పటి ఆర్. ఈ.సి పూర్వ విద్యార్థి నంబాల కేశవరావు పిలుపు నందుకొని మావోయిస్టు పార్టీ లో చేరి అజ్ఞతంలోని వెళ్ళిపోయాడు. 1981సంవత్సరం నుండి 1986 వరకు నేషనల్ పార్క్ దళ కమాండర్ లంక పాపిరెడ్డి నాయకత్వం దళ సభ్యుడుగా కుంట,బస్టర్ ప్రాంతాల్లో పనిచేసాడు. 1987లో మావోయిస్టు పార్టీ నాయకత్వం రూబెన్ ను ఏరియా కమిటీ సభ్యుడిగా అప్పగించడం జరిగింది. 1991లో అనారోగ్యం కారణంగా చికిత్స కోసం కొత్తగుడెం కు వెళుతున్న సమయంలో చత్తీస్గఢ్ పోలీసులు అరెస్ట్ చేసి జగదల్పూర్ జైలు తరలించగా,ఒక సంవత్సరం అనంతరం రూబెన్ మరో ముగ్గురు ఖైదీలతో కలసి జైలు నుండి తప్పించుకున్నాడు. 1992 లో జైలు తప్పించుకున్న రూబెన్ తిరిగి మావోయిస్టు పార్టీ లో కలిసి ఏరియా కమిటీ సభ్యుడిగా కుంట, అబుజ్ మడ్ ప్రాంతాల్లో 1999 వరకు పనిచేసాడు.ఇదే సంవత్సరంలో సెంట్రల్ కమిటీ సభ్యుడు రావుల శ్రీనివాస్,రామన్న గోపన్న నేతృత్వంలో బీజాపూర్ జిల్లా, గుండ్రాయి గ్రామానికి చెందిన పొడియం భీమే తో రూబెన్ కు వివాహం జరిపించారు. 2005 సంవత్సరం డివిజన్ కమిటీ సభ్యుడి పనిచేస్తున్న సమయంలో అనారోగ్యం కారణంగా పార్టీ ఆదేశాలతో రూబెన్ గుండ్రాయి గ్రామంలోనే భార్య,పిల్లలతో నివాసం వుంటూ,కోళ్లు,గొర్రెలు ఫారాలు నిర్వహిస్తూనే స్థానిక గ్రామ కమిటీలతో కలసి చురుకుగా పని చేసే వాడు.ఇదే సమయంలో మావోయిస్టు పార్టీ నాయకులతో పాటు దళ సభ్యులకు షెల్టర్, భోజన వసతులను కల్పిస్తూనే పోలీసుల కదలికలను గమనిస్తూ మావోయిస్టులకు సమాచారం అందిస్తూ మావోయిస్టు పని చేసేవాడు.అనారోగ్యం బాధపడుతున్న రూబెన్,ఉద్యమంలో పాల్గోడంలో శరీరం సహకరించకపోవడం.ముఖ్యంగా మావోయిస్టు సిద్దాంతాలకు కాలం చెల్లిపోవడం, ప్రజలకు మావోయిస్టులపై వ్యతిరేకత రావడంతో పాటు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పురావాస పథకాల ద్వారా ప్రశాంతవంతమైన వాతావరణంలో తన కుటుంబ సభ్యులతో జీవించాలని,నిర్ణయించుకొని పోలీసుల ఎదుట రూబెన్ లొంగిపోవడం జరిగిందని సీపీ తెలియజేశారు.రూబెన్ పాల్పడిన నేరాల వివరాలు కుంట దళ సభ్యుడిగా పనిచేసే సమయంలో పెద్ద కెడు వాల్,పండోదు,పిడిమాల్,బండారిపాడు గ్రామాలకు చెందిన గ్రామస్తులను దళ సభ్యులతో కలసి హత్యలు చేయడంతో పాటు,ఎలమకొండా గ్రామ సర్పంచ్ ను హత్య చేసిన సంఘటనల్లో నిందితుడు. 1988లో గొల్లపల్లి,మారాయి గూడ మార్గం లో పోలీసుల కాన్వాయి పై మావోయిస్టుల కలసి 20 మంది సి. ఆర్. పై. ఎఫ్ పోలీసులను దారుణంగా హత్య చేసి వారి ఆయుధాలను పట్టుకొని పోయిన సంఘటనలో నిందితుడు. 1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడు గోపన్నతో కలసి తుర్లపాడు పోలీస్ స్టేషన్ పై దాడి చేసిన ఘటన లో రూబెన్ నిందితుడు.రూబెన్ పై 8లక్షల రూపాయల రివార్డ్ వుందని పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ,కాజీపేట ఏసీపి ప్రశాంత్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## చీఫ్ జస్టిస్‌పై దాడి రాజ్యాంగంపై దాడితో సమానం...

**–చీఫ్ జస్టిస్‌పై షూ విసరడం రాజ్యాంగానికి అవమానం...వేములవాడ న్యాయవాదుల ఆగ్రహం...**



**రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 08 (మన వార్త ప్రతినిధి):** సుప్రీంకోర్టులో కేసు విచారణ జరుగుతున్న సమయంలో చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై ఒక న్యాయవాది షూ విసరడానికి ప్రయత్నించిన ఘటన దేశ రాజ్యాంగంపై దాడితో సమానం అని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తీవ్రంగా ఖండించారు.మంగళవారం ఈ ఘటనను నిరసిస్తూ వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం వద్ద న్యాయవాదులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కోర్టు విధులను బహిష్కరించి,చీఫ్ జస్టిస్‌పై దాడి యత్నం చేసిన లాయర్‌పై జీవితకాల నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గుడిసె సదానందం మాట్లాడుతూ,"భారత రాజ్యాంగ రక్షకుడైన చీఫ్ జస్టిస్‌పై దాడి చేయడం దేశ న్యాయవ్యవస్థకు అవమానం.ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు భంగం కలిగిస్తాయి.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి,"అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కట్కం జనార్ధన్,క్రీడల కార్యదర్శి మనోహర్,నాగుల సత్యనారాయణ,విద్యాసాగర్ రావు, దేవేందర్,రాజు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఓటు చోరీ ర్యాలీ లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని, ఎంపీ కడియం కావ్య



**హనుమకొండ జిల్లా అక్టోబర్ 7(మనవార్త ప్రతినిధి):**ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ ప్రభుత్వం,బీజేపీ కనుసన్నల్లో నడుస్తున్న ఈసీ తీరుపై రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మంగళవారం ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమం కాజీపేట చౌరస్తాలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య పాల్గొన్నారు.ఓటు చోరీ ఆపాలని కేంద్రానికి సంతకం చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.ఓటు చోరీ పై బూత్ స్థాయి డివిజన్ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి సంతకాలని సేకరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు కోల్పోవడం అంటే సర్వం కోల్పోవడం అని అన్నారు. బీజేపీ,బి ఆర్ ఎస్ పార్టీలు గతంలో ఓట్లను అపహరించాయని,శాసన సభ ఎన్నికల్లో,పార్లమెంట్ ఎన్నికల్లో వ్యత్యాసం ఉందని చెప్పారు.ప్రజలందరు మాకెందుకు అనుకుంటే బిజెపి ప్రభుత్వం ఈసీ తో కలిసి మన ఓట్లను చోరీ చేస్తున్నదని గుర్తు చేశారు.గడిచిన చాలా కాలంగా రాహుల్ గాంధీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాల్పడిన ఓట్ల చోరీపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేస్తూ,మతపరమైన రాజకీయాలకు పాల్పడుతు,ఆర్థిక సంక్షోభంలో దేశం ఉన్నప్పటికీ వారికి అధికార బదలాయింపు ఉంటుందని మండిపడ్డారు.రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటంలో కేంద్ర ప్రభుత్వం,ఈసీ సరైన సమాధానం చెప్పలేదు మండిపడ్డారు.దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మోసం చేస్తున్న బీజేపీ తీరును ప్రజలు ఖండిస్తున్నారు. ఓటు చోరీలు,ఈసీ పాక్షిక వైఖరికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ స్వరం కలిపి పోరాటం చేయాలి.ఎన్నికలు స్వేచ్ఛగా,న్యాయంగా జరగాలి. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రంలో బీజేపీ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణిచివేయాలని చూస్తోంది.ఈ కార్యక్రమలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇవి శ్రీనివాస్ రావు,పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,నేషనల్ కో ఆర్డినేటర్ పులి అనిల్ , మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,కార్పొరేటర్ జక్కుల రవి యాదవ్,విజయశ్రీ రాజాలి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**హనుమకొండ అక్టోబర్ 7(మనవార్త ప్రతినిధి):** 420 హామీలు ఆరు గ్యారెంటీలు ఇచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.హనుమకొండ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా 420 హామీలు ,6 గ్యారెంటీలు ఇవ్వడం జరిగిందనీ దానికి సంబంధించి ఇంతకు ముందు కాంగ్రెస్ బాకీ పేరిట కార్డులను ప్రదర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన హామీలు 100 రోజులలో నెరవేర్చుతం అని చెప్తే ఓపికతో ఇప్పటివరకు ఎదురు చూశామని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు బాకీ ఉన్న సుమారు 50,000 రూపాయలు, వృద్ధులకు 44000, దివ్యాంగులకు 44 వేలు బాకీ ఉందనీ ఈ ప్రభుత్వం ఆడపిల్లలకు పెళ్ళికి భారం కాకూడదని మా ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పెడితే దానికి తులం బంగారం ఎక్కువగా ఇస్తామని అని చెప్పిందనీ తులం బంగారం ఏదని పెళ్లైన ఆడబిడ్డలు, వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.నిరుద్యోగులకు 2 లక్షల ఉ ద్యోగాలు ఇస్తాం అని మోసం చేస్తే మేము వారి పక్షాన పోరాటం చేస్తున్నామని.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ గ్యారంటీల పేరుతో గ్యారంటీకో కార్డులు విడుదల చేశారు. ఎన్నిలలో ఇంటింటికి పంపిణి కూడా చేశారు. కానీ అమలుకు నోచుకోలేదు.ప్రజా పాలన అని చెప్పి ప్రజా వ్యతిరేక పాలనా చేస్తున్నారు. హైదరాబాద్ లో పేదల ఇళ్లను హైడ్రా పేరుతో కూల్చితున్నారు.ప్రపంచంలోనే గొప్పది అయినా కాళేశ్వరం ప్రాజెక్టు ను కూడా అవమానకరంగా.మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకులు తమపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఎలాంటి అరెస్ట్ లకు భయపడమన్నారు. ఈ కార్యక్రమంలో. కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు యూత్ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా బ్లూ కోల్ట్స్..



**జమ్మికుంట, అక్టోబర్ 07( మన వార్త ప్రతినిధి):** పట్టణం లో పగలు మహిళా పోలీస్ సిబ్బంది బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహించనున్నారు. కరీంనగర్ కమిషనర్ ఉత్తర్వుల మేరకు పగటి సమయంలో మహిళా సిబ్బంది బ్లూ కోడ్స్ విధులను నిర్వహిస్తారని పట్టణ సీఐ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది తో ఎస్సై తో కలిసి సీఐ బ్లూ కోల్ట్స్ వాహనాన్ని ప్రారంభించారు.మహిళలకు రక్షణ కల్పించడానికి,పెట్రోలింగ్ చేయడానికి,వాహనాల తనిఖీలు చేయడానికి,మహిళా భద్రత కోసం పోలీస్ వ్యవస్థలో భాగంగా మహిళా పోలీసులతో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక బృందాలు బ్లూ కోల్ట్స్ అని సిఐ చెప్పారు.

## స్మృతి వనం గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించిన



**–అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి...**

**హన్మకొండ అక్టోబర్ 7(మనవార్త ప్రతినిధి):**హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మంగళవారం స్మృతి వనం గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ పోస్టర్‌ను కేర్ అండ్ క్యూర్ సంస్థ ఆధ్వర్యంలో,ఆ సంస్థ వ్యవస్థాపకుడు మరియు గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా. ఆచార్య రవి కుమార్ వెలుదండి రూపొందించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ,గ్రీన్‌ల్యాండ్ ప్రాజెక్ట్ యొక్క ప్రధాన లక్ష్యం గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో విస్తృతంగా పచ్చదనాన్ని పెంపొందించడం మరియు పర్యావరణ సమతుల్యతను స్థాపించడం అని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల సహకారం కూడా అత్యవసరమని ఆయన అన్నారు.మీ మొక్కతో వరంగల్ భవిష్యత్తు అనే నినాదంతో ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ ద్వారా పౌరుల్లో పర్యావరణ అవగాహనను పెంపొందించి, భవిష్యత్తు తరాల కోసం హరిత భవిష్యత్తు నిర్మించడమే లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా డా. ఆచార్య రవి కుమార్ వెలుదండి మాట్లాడుతూ,ఒక మొక్కను నాటడం అంటే ఒక ప్రాణాన్ని సృష్టించడం. ప్రతి పౌరుడు హరిత వరంగల్ నిర్మాణంలో భాగస్వామి కావాలి, అని పిలుపునిచ్చారు.ప్రాజెక్ట్‌లో భాగంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో 'స్మృతి వనాలు' ఏర్పాటు చేయబడతాయి.వీటిలో ప్రజలు తమ కీర్తిశేషుల జ్ఞాపకార్థం మొక్కలు నాటే అవకాశం కల్పించబడుతుంది.ప్రాజెక్ట్ నిర్వాహకులు ప్రజలందరినీ తమ వంతు పాత్రగా ప్రతి ఇంటి వద్ద కనీసం ఐదు మొక్కలు నాటాలని,ఈ తరం మరియు రానున్న తరాలకు పచ్చదన వారసత్వాన్ని అందించాలని కోరుకున్నారు.

## జమ్మికుంట జడ్పిటిసిగా అవకాశం కల్పించండి..



**జమ్మికుంట, అక్టోబర్ 07( మన వార్త ప్రతినిధి):** రంగంపల్లి,జగ్గయ్యపల్లి గ్రామంలో అందరికీ సుపరిచితుడు, ఆత్మీయుడు కోరే రాజ్ కుమార్ గతంలో వరంగల్ వేయి స్తంభాల గుడి చైర్మన్ గా చేశారు. మొదటి నుండి కాంగ్రెస్ వాది ఇప్పుడు జమ్మికుంట జడ్పిటిసి మహిళా కావడంతో తన సతీమణి కోరే నవ్య శ్రీ కోసం కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే కల్పించాలని కోరారు.

## సత్య సాయి పాఠశాలలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం



**చేవెళ్ల: అక్టోబర్ 7 మన వార్త ప్రాథనిది.** చేవెళ్ల సత్య సాయి పాఠశాలలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం చేవెళ్ల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ %ది%. సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ తర్వాత 30 మంది విద్యార్థులను పీఎస్ కు తీసుకువచ్చి, పీఎస్ లో నిర్వహించబడుతున్న రికార్డులు, పీఎస్ లో విధుల స్వభావం గురించి వివరించి, ఆపై చేవెళ్ల బస్టాప్ జంక్షన్ కు తీసుకెళ్లి సిగ్నల్స్ వద్ద సిబ్బంది విధుల స్వభావం, జరిమానా ఎలా విధించాలి, డ్రూకెన్ డ్రైవ్ ను ఎలా తనిఖీ చేయాలి, పెండింగ్ లో ఉన్న చలాన్లు మరియు జీబ్రా లైన్ల వద్ద క్రాసింగ్ చేసే డ్రైవర్లు మరియు పాదచారులు చేసే ఉల్లంఘనలను ఎలా తనిఖీ చేస్తారో వివరించారు. ఇట్టి కార్యక్రమంలో చేవెళ్ల ట్రాఫిక్ పిఎస్ ARSI S. చందర్ నాయక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు గుడ్‌న్యూస్..!



35 రకాల మందుల ధరలు తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం..!


దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కేంద్రం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా 35 రకాల మందుల ధరలను తగ్గించింది. దేశ ప్రజలకు ప్రజలకు మందులను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీలు విక్రయిస్తున్న 35 ఔషధాల రిటైల్ ధరలను తగ్గించింది. ఈ ఒంటినొప్పులు, గుండెసంబంధిత, మధుమేహం, మానసిక వ్యాధుల చికిత్సకు ఉపయోగించే ఔషధాలపై తగ్గింపు వర్తించనున్నది. దాంతో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఊరట కలుగన్నుది. ఈ మేరకు రసాయనాలు–ఎరువుల మంత్రిత్వ శాఖ ఈ ఉత్తర్వులను మేరకు జారీ చేసింది. యేసిలోఫెనాక్, పారాసెటమాల్, ట్రైప్సిన్ కైమోట్రిప్సిన్ ఫిక్స్‌డ్–డోస్ కాంబినేషన్, అమోక్సిసిలిన్–పొటాషియం క్లావ్యులానేట్, అటోర్వాస్టాటిన్, ఎంపాగ్లిఫ్లోజిన్, సిటాగ్లిప్టిన్, మెట్‌ఫార్మిన్ వంటి మందులున్నాయి. డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ విక్రయించే యేసిలోఫెనాక్–పారాసెటమాల్–ట్రైప్సిన్ కైమోట్రిప్సిన్ మాత్ర ధరను రూ. 13గా నిర్ణయించింది. క్యాడిలా ఫార్మాస్యూటికల్స్ విక్రయించే అదే ఫార్ములేషన్ ధరను 15.01గా పేర్కొంది. గుండె సంబంధిత వ్యాధులున్న వారు విస్తృతంగా వాడే మెడిసిన్ అయిన అటోర్వాస్టాటిన్ 40 %ఎస్త్ర% ం క్లోపిడొగ్రెల్ 75 %ఎస్త్ర% మాత్రల ధరలను రూ. 25.61గా నిర్ణయించింది. చిన్నపిల్లలకు ఉపయోగించే సెఫిక్సిమ్, పారాసెటమాల్ ఓరల్ సస్పెన్షన్స్, విటామిన్ డీ లోపం ఉన్న వారిలో వాడే కోలికాల్సిఫెరాల్ డ్రాప్స్, డైక్లోఫెనాక్ ఇంజెక్షన్ ధర రూ. 31.77కి తగ్గించింది. రిటైర్లు, డీలర్లు అందరూ మెడికల్ షాపుల్లో తాజా ధరల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించింది. ఎక్కువకు ధరకు ఆయా మందులను విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఔషధ ధరల నియంత్రణ ఆర్డినెన్స్ 2013, ఎసెన్షియల్ కమెడిటీస్ యాక్ట్ 1955 ప్రకారం జరిమానాలు విధించనున్నట్లు తెలిపింది. ఆయా మెడిసిన్ల ధరలు మినహాయించామని.. అదనంగా జీఎస్టీని చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. ఔషధ తయారీ కంపెనీలు కొత్త ధరల జాబితాను ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికలడేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో అప్‌డేట్ చేసి.. ఎన్‌పీపీఏ, రాష్ట్రాల డ్రగ్ కంట్రోలర్స్‌కు సమర్పించాలని ఆదేశించింది. తాజా ఆదేశాలతో ఆయా ఔషధాలపై ఇప్పటికే ఉన్న ధరల ఉత్తర్వులు రద్దయినట్లు స్పష్టం చేసింది.

# గుమ్మడి ఆకులతో అద్భుతాలు..



గుమ్మడికాయ ఆకులలో ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ సమ్మేళనాలు, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు, కాల్షియం, మాంగనీస్, విటమిన్ బి6, భాస్వరం కూడా ఉన్నాయి. ఈ పోషకాలన్నీ శారీరక, మానసిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. గుమ్మడికాయ ఆకులు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం.మీరు ఎప్పుడైనా గుమ్మడికాయ ఆకులను వంటలో ఉపయోగించారా..? అవును, గుమ్మడికాయ కూరలాగే, దాని ఆకులు కూడా చాలా రుచికరంగా, పోషకాలతో నిండి ఉంటాయి. ఇది ముఖ్యంగా మహిళల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. గుమ్మడికాయ ఆకులలో ఫ్లేవనాయిడ్లు, ఫినాలిక్ సమ్మేళనాలు, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో పాటు, కాల్షియం, మాంగనీస్, విటమిన్ బి6, భాస్వరం కూడా ఉన్నాయి. ఈ పోషకాలన్నీ శారీరక, మానసిక అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ రోజుల్లో చాలా మంది మహిళలకు ప్రీమెన్స్టువల్ సిండ్రోమ్ ఒక ప్రధాన సమస్యగా మారిపోయింది. ఈ సమస్యతో బాధపడుతున్న ఆడవాళ్ల మానసిక స్థితిలో మార్పులు, తలనొప్పి, నిరాశ, చిరాకు వంటి సమస్యలతో బాధపడుతూనే ఉంటారు.. దీని నుండి ఉపశమనం పొందడానికి మహిళలు మాంగనీస్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గుమ్మడికాయ ఆకులలో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఈ సమస్యలో మహిళలకు ఉపశమనం లభిస్తుంది. మహిళల్లో మలబద్ధకంతో బాధపడుతున్నవారికి గుమ్మడికాయ ఆకులు మేలు చేస్తాయి. ఫైబర్ అధికంగా ఉండే గుమ్మడికాయ ఆకులను తీసుకోవడం వల్ల మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. గుమ్మడికాయ ఆకులలో కాల్షియం, భాస్వరం పుష్కలంగా ఉంటాయి. ఇది మీ ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. దంతాల అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కీళ్ల, ఎముకల నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది.

# కివి పండ్లను వీరు అస్సలు తినకూడదు




కివిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్లతో పాటు విటమిన్ బి6, విటమిన్ సి, ఫైబర్, కాల్షియం, పొటాషియం, కార్బోహైడ్రేట్లు, భాస్వరం, మెగ్నీషియం, రాగి, జింక్, నియాసిన్, రిబోఫ్లేవిన్, బీటా కెరోటిన్ వంటి పోషకాలు పుష్కలంగా నిండి ఉన్నాయి. ఇది మనల్ని అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచుతుంది. రుచికి పుల్లగా ఉండే కివి పండు ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తుంది. అయినప్పటికీ, దానిని అవసరమైన దానికంటే ఎక్కువగా తీసుకుంటే అది ప్రయోజనానికి బదులుగా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ముఖ్యంగా కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఈ కివి పండ్లకు దూరంగా ఉంటేనే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కిడ్నీ సమస్యలు ఉన్నవారు కివి పండ్లకు దూరంగా ఉండాలి. వాస్తవానికి కివిలో పొటాషియం ఉంటుంది. ఇది మూత్రపిండాల వ్యాధులతో బాధపడే వారిపై మరింత ఎఫెక్ట్ చూపుతుంది. అందుకే.. కిడ్నీ రోగులు ఆహారంలో పొటాషియం తక్కువ మొత్తంలో తీసుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. కివి పండ్లను అతిగా తినటం వల్ల కూడా కొన్ని రకాల సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. దీంతో చర్మంపై దద్దుర్లు, వాపు, దురద, ఉబ్బసం మొదలైన అనేక రకాల అలెర్జీ సమస్యలు వస్తాయి. కొందరిలో నోటి అలెర్జీ సిండ్రోమ్ వచ్చే ప్రమాదం ఉంది. దీంతో నోరు, పెదవులు, నాలుక ఉబ్బుతాయి. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు కివి పండ్లకు దూరంగా ఉండాలి. కివిలో పొటాషియం ఉంటుంది, ఇది మూత్రపిండాల వ్యాధికి హాని కలిగిస్తుంది. కిడ్నీ రోగులు తమ ఆహారంలో తక్కువ మొత్తంలో పొటాషియం తీసుకోవాలని సూచించారు. కివి ఎక్కువగా తినడం వల్ల కూడా తీవ్రమైన ప్యాంక్రియాటైటిస్ వస్తుంది. ఈ సమస్యలో క్లోమం వాపు రావచ్చు. అలాంటి వారు తీవ్రమైన కడుపు నొప్పితో ఇబ్బంది పడాల్సి వస్తుంది. కివిలో ఉండే అధిక ఫైబర్ విరేచనాలు, కడుపు నొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలను కలిగిస్తుంది. గర్భిణీ స్త్రీలు ఒక రోజులో రెండు లేదా మూడు కివిలకు మించి తినకూడదు. కివి ఎక్కువగా తీసుకోవడం వల్ల అసిడిటీ, చర్మంపై దద్దుర్లు, గొంతు నొప్పి వచ్చే అవకాశం ఉంది. అలాగే, గ్యాస్ట్రిటిస్, జీర్ణక్రియకు సంబంధించిన ఏదైనా సమస్య ఉంటే కివి తినకూడదు. కివిలో ఉండే యాసిడ్ ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.

# ఖాళీ కడుపుతో గుడ్లు తింటున్నారా..?



గుడ్డులో అధిక నాణ్యత గల ప్రోటీన్ ఉండటంతో పాటు, విటమిన్ ఎ, డి, ఇ, బి12, రిబోఫ్లేవిన్, ఫోలేట్, ఐరన్, సెలీనియం వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. కానీ ఈ గుడ్లను తప్పుడు మార్గంలో తీసుకుంటే, అవి ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చే బదులు హాని కలిగించడం ప్రారంభిస్తాయి. అవును, కొంతమంది ఉదయం పనికి చేరుకోవాలనే తొందరలో అల్పాహారంగా ఖాళీ కడుపుతో గుడ్లు తింటారు. మనలో చాలా మంది గుడ్లు ఇష్టంగా తింటుంటారు. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో గుడ్లు తినేవారు కూడా ఉంటారు.. గుడ్డులో ప్రొటీన్లు పుష్కలంగా ఉండటంతో ఫిట్‌నెస్ ప్రియులు దీనిని ఎక్కువ తినడానికి ఇష్టపడుతున్నారు. కొంతమంది పచ్చి గుడ్డు కూడా తింటుంటారు. మరికొందరు ఆమ్లెట్ వేసుకుని తింటారు. కానీ, ఉడికించిన గుడ్లు ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఖాళీ కడుపుతో గుడ్లు తినడం సురక్షితమేనా అన్న విషయాన్ని మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? మీరు కూడా అల్పాహారం కోసం ఖాళీ కడుపుతో గుడ్లు తింటున్నట్లయితే, ఈ విషయాలు తప్పక తెలుసుకోవాలంటున్నారు పోషకాహార, వైద్య ఆరోగ్య నిపుణులు. గుడ్డులో అధిక నాణ్యత గల ప్రోటీన్ ఉండటంతో పాటు, విటమిన్ ఎ, డి, ఇ, బి12, రిబోఫ్లేవిన్, ఫోలేట్, ఐరన్, సెలీనియం వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. కానీ ఈ గుడ్లను తప్పుడు మార్గంలో తీసుకుంటే, అవి ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చే బదులు హాని కలిగించడం ప్రారంభిస్తాయి. అవును, కొంతమంది ఉదయం పనికి చేరుకోవాలనే తొందరలో అల్పాహారంగా ఖాళీ కడుపుతో గుడ్లు తింటారు. కానీ, ఆరోగ్య ప్రయోజనాల దృష్ట్యా ఇలా చేయడం సరైనది కాదని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

# కడుపులో గ్యాస్ సమస్య
## ఎందుకు ఏర్పడుతుంది..?



ప్రజల చెడు ఆహారపు అలవాట్లు వారిని అనారోగ్యానికి గురి చేస్తాయి. ముఖ్యంగా తినడానికి, తాగడానికి ఇష్టపడేవారు వారి జీర్ణక్రియపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. బయటి ఆహారం ఎక్కువగా తినడం వల్ల కడుపు నొప్పి, గ్యాస్, అసిడిటీ వస్తుంది. రుతువులు మారుతున్న కొద్దీ, జీర్ణక్రియ బలహీనంగా ఉన్నవారి సమస్యలు కూడా పెరుగుతాయి. ప్రజలు రోజూ అనుసరించే తప్పుడు ఆహారపు అలవాట్లే జీర్ణక్రియ బలహీనపడటానికి కారణమని రాజీవ్ దీక్షిత్ వివరించారు. భారతదేశంలో ప్రముఖ సామాజిక కార్యకర్త, ఆయుర్వేద సలహాదారు రాజీవ్ దీక్షిత్ ఆరోగ్య సమస్యలపై సలహాలు, సూచనలు అందించేవారు. ఈ కడుపు సమస్యలను ఎప్పుడూ ఎదుర్కొనే వ్యక్తులు తమ ఆహారం కడుపులో సరిగ్గా జీర్ణం కావడం లేదని అర్థం చేసుకోవాలి. ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోతే అది కుళ్ళిపోతుంది. ఇది బ్యాక్టీరియా ఏర్పడటానికి దారితీస్తుంది. అలాగే గ్యాస్ సమస్యలను కలిగిస్తుంది. దీని నుండి బయటపడాలంటే కొన్ని అలవాట్లు పాటించాలి. నీరు తాగడానికి సమయం: ఆహారం తిన్న వెంటనే ఎప్పుడూ నీరు తాగకండి. ఆహారం తిన్న 1 గంట తర్వాత మాత్రమే నీరు తాగాలి. ఇంత సమయం ఉండటం అవసరం. 2. ఆహారాన్ని ఎలా నమలాలి: మనం మన ఆహారాన్ని సరిగ్గా నమలాలి. మనం ఆ ఆహారాన్ని కొద్దిగా నమిలి మింగితే, అది త్వరగా జీర్ణం కాదు. అలాగే అజీర్ణ సమస్యకు కారణమవుతుంది. మీరు ప్రతి ముద్దను సరిగ్గా నమిలి తినాలి. ఆహారంతో పెరుగు లేదా మజ్జిగ: అయితే శీతాకాలంలో ఈ అలవాటు జలుబు లేదా దగ్గుకు కూడా కారణమవుతుంది. మీరు రోజు భోజనంతో పాటు 1 గ్లాసు పలుచని మజ్జిగ తాగాలి. ఇది ప్రోబయోటిక్ పానీయం. ఇది పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

# మామిడి బొప్పాయి తింటే
## కండరాలు పెరుగుతాయా?





మామిడి పండ్లు, బొప్పాయి వంటి పండ్లు కండరాల అభివృద్ధికి ప్రోటీన్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగపడతాయా అనే సందేహం చాలా మందికి ఉంది. డిజిటల్ క్రియేటర్ టెడ్ కార్ మామిడి, బొప్పాయి కండరాల అభివృద్ధికి ఉపయోగపడతాయని చెప్పడం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. దీని గురించి తెలుసుకోవడానికి నిపుణులను సంప్రదించగా కండరాల అభివృద్ధికి ప్రోటీన్ చాలా ముఖ్యమని తెలిపారు. మామిడి, బొప్పాయి ప్రోటీన్‌కు ప్రత్యామ్నాయం కాదని తెలిపారు. బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్‌ను జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. దీని ద్వారా మీరు తీసుకునే ప్రోటీన్ మీ శరీరంలో సమర్థవంతంగా పనిచేస్తుంది. బొప్పాయిలో విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇంకా ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కూడా ఉన్నాయి. ఇవి వ్యాయామం వల్ల కలిగే కండరాల నొప్పుల నుండి కోలుకోవడానికి సహాయపడతాయి. మామిడిలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ప్రోటీన్ కానప్పటికీ వ్యాయామాలకు అవసరమైన శక్తిని అందిస్తాయి. ఇది కారుకు నింపే ఇంధనం లాగా పనిచేస్తుంది. మామిడిలో విటమిన్ ఎ, సి, యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. వారంలో మూడు లేదా నాలుగు సార్లు 150 నుండి 160 గ్రాముల వరకు మామిడిపండు తినవచ్చు. అదేవిధంగా 140 నుండి 150 గ్రాముల వరకు బొప్పాయి పండ్లను తినవచ్చు. మామిడి, బొప్పాయి ఆరోగ్యానికి మంచివే.. కానీ అవి ప్రోటీన్‌కు ప్రత్యామ్నాయం కావు. సరైన ప్రోటీన్ కలిగిన ఆహారాలతో కలిపి వీటిని తీసుకోవాలి. ముఖ్యంగా వీటిని ఎక్కువగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయి కూడా పెరుగుతుంది. కాబట్టి లిమిటెడ్ గా తీసుకోవడం ఆరోగ్యానికి

# ఉస్తాద్ వచ్చేది అప్పుడేనా?



'ఓజీ'తో ఘనవిజయాన్ని అందుకున్న పవన్‌కల్యాణ్.. అదే జోష్‌లో తన నెక్ట్స్ సినిమా 'ఉస్తాద్ భగత్‌సింగ్'ని కూడా పూర్తి చేసేశారు. రీసెంట్‌గా ఆ సినిమాకు సంబంధించిన పవన్ పార్ట్ కంప్లీట్ అయ్యింది. ఇక డబ్బింగ్ చెప్పడమే తరువాయి. మరోవైపు దర్శకుడు హరీశ్‌శంకర్ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్ని కూడా శరవేగంగా కనిచ్చేస్తున్నారు. 'ఉస్తాద్ భగత్‌సింగ్'ని వచ్చే ఏడాది సమ్మర్‌లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. త్వరలోనే విడుదల తేదీని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్‌ని ఇప్పటికే షురూ చేశారు. విడుదల తేదీ ప్రకటించగానే ప్రమోషన్స్‌ని వేగవంతం చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. శ్రీలీల, సాక్షి వైద్య కథానాయికలుగా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీమూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కెమెరా: అయనంకా బోస్, సంగీతం: దేవిశ్రీప్రసాద్,

## ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ సెప్టెంబర్ 2025 రేసులో ముగ్గురు ఇండియన్స్



ప్రతిష్టాత్మక ఐసీసీ సెప్టెంబర్ నెల ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు ముగ్గురు భారత క్రికెటర్లు నామినేట్ అయ్యారు. పురుషుల విభాగంలో అభిషేక్ శర్మ, కుల్దీప్ యాదవ్ ఉండగా, మహిళల విభాగంలో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన పోటీలో ఉంది. వీరితో పాటు జింబాబ్వే ఆటగాడు బ్రియన్ బెన్నెట్, పాకిస్తాన్ నుంచి సిద్రా అమీన్, దక్షిణాఫ్రికా నుంచి టాజ్‌మిన్ బ్రిట్స్‌లు షార్ట్‌లిస్ట్ అయ్యారు.అభిషేక్ శర్మసెప్టెంబర్ నెలలో అభిమానుల దృష్టిని ఆకర్షించిన వారిలో స్టార్ ఆటగాడు అభిషేక్ శర్మ ఉన్నాడు. యుఏఈలో జరిగిన ఆసియా కప్ టోర్నమెంట్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా మెరిసిన అభిషేక్, టోర్నీ మొత్తంలో 314 పరుగులు చేశాడు. అతని సగటు 44.85 కాగా, స్ట్రైక్ రేట్ అద్భుతంగా 200 ఉంది. ఈ టోర్నమెంట్‌లో అతని దూకుడైన బ్యాటింగ్ జట్టు విజయాల్లో కీలకంగా నిలిచింది. సూపర్ ఫోర్స్ దశ ముగిసే సమయానికి అతను ఐసీసీ పురుషుల %ట20×% బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో చరిత్రలోనే అత్యధిక రేటింగ్ పాయింట్లు 931 సాధించాడు. భారత స్పిన్ మాంత్రికుడు కుల్దీప్ యాదవ్ కూడా ఆసియా కప్‌లో తన స్పిన్ మాయాజాలంతో ప్రత్యర్థుల్ని గజగజలాడించాడు. మొత్తం ఏడు టీ20 మ్యాచ్‌లలో 17 వికెట్లు తీశాడు. ఫైనల్లో పాకిస్తాన్‌పై 4/30, లీగ్ మ్యాచ్‌లో యుఏఈపై 4 వికెట్లతో చెలరేగాడు. 9.29 సగటు, 6.27 ఎకానమీతో బౌలింగ్ చేసి టోర్నీ టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. మహిళల విభాగంలో భారత్ స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన ఆసీస్‌తో జరిగిన సిరీస్‌లో అద్భుతంగా ఆడింది. నాలుగు మ్యాచ్‌ల్లో 308 పరుగులు చేసి, సగటున 77, స్ట్రైక్ రేట్ 135.68తో చెలరేగింది. 58, 117, 125 వంటి స్కోర్లు నమోదు చేయడంతో పాటు, మూడో వన్డేలో కేవలం 50 బంతుల్లోనే సెంచరీ సాధించి, ఇండియా తరఫున అత్యంత వేగంగా సెంచరీ చేసిన బ్యాటర్‌గా నిలిచింది.జింబాబ్వే యువ ఓపెనర్ బ్రియన్ బెన్నెట్ టీ20లలో సంచలన ఆటతీరుతో ప్లేయర్ ఆఫ్ ది మంత్ రేసులోకి వచ్చాడు. 21 ఏళ్ల వయస్సులోనే 9 టీ20 మ్యాచ్‌ల్లో 497 పరుగులు చేసి సగటున 55.22, స్ట్రైక్ రేట్ 165.66తో ఉన్నాడు. శ్రీలంక, నామిబియాలపై టీ20 సిరీసులో టాప్ స్కోర్ చేశాడు. ఐసీసీ వోటింగ్ అకాడమీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రీడాభిమానులు ఇప్పుడు తమ ఓట్ల ద్వారా విజేతలను నిర్ణయిస్తారు. ఐసీసీ అధికారిక వెబ్‌సైట్‌లో అభిమానులు తమ ఓటు వేయవచ్చు.

## అతను రికార్డు పుస్తకాల్లో ఎక్కడం ఖాయం అవుతుంది...విరాట్ కోహ్లీ



ముంబై : ఆస్ట్రేలియాతో జరిగే వన్డే సిరీస్‌కు విరాట్ కోహ్లీ ఎంపికైన విషయం తెలిసిందే. అయితే ఆ సిరీస్‌లో ఒకవేళ కోహ్లీ రాణిస్తే అతని ఖాతాలో ఓ కొత్త రికార్డు చేరనున్నది. 2025 చాంపియన్స్ ట్రోఫీలో ప్రదర్శించిన ఫామ్‌ను కొనసాగిస్తే అప్పుడు అతను రికార్డు పుస్తకాల్లో ఎక్కడం ఖాయం అవుతుంది. వన్డేల్లో అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్లలో ప్రస్తుతం కోహ్లీ మూడవ స్థానంలో ఉన్నాడు. ఒకవేళ అతను రాబోయే వన్డే సిరీస్‌లో మరో 54 పరుగులు చేస్తే, అప్పుడు అతను రెండోవ స్థానానికి చేరుకుంటాడు. వన్డేల్లో అత్యధిక రన్స్ చేసిన బ్యాటర్లలో సచిన్ టెండూల్కర్, కుమార సంగక్కర తొలి రెండు స్థానాల్లో ఉన్నారు. హ్లీ ఇప్పటి వరకు 302 వన్డేలు ఆడాడు. వాటిల్లో అతను 14,181 రన్స్ చేశాడు. సచిన్ టెండూల్కర్ వన్డేల్లో 18,426 రన్స్ చేశాడు. ఇక సంగక్కర 14,234 రన్స్ చేశాడు. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో మరో 54 పరుగులు చేస్తే, ఆల్ టైం లిస్టులో అతను రెండవ స్థానానికి చేరుకుంటాడు. అయితే ఏడు నెలల బ్రేక్ తర్వాత కోహ్లీ మళ్లీ వన్డేలు ఆడుతున్నాడు. 2025 చాంపియన్స్ ట్రోఫీలోఅతను 54 సగటుతో 218 రన్స్ స్కోరు చేశాడు. టీ20, టెస్టు క్రికెట్‌కు విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం అతను వన్డే ఫార్మాట్‌పై ఫోకస్ పెట్టాడు. ఆస్ట్రేలియా గడ్డపై విరాట్ 29 వన్డేలు ఆడాడు. వాటిల్లో కోహ్లీ 1327 రన్స్ స్కోరు చేశాడు. దాంట్లో అయిదు సెంచరీలు, ఆరు ఫిఫ్టీలు ఉన్నాయి.

# ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయిన జాన్వీకపూర్




హిందీ,తెలుగుతోపాటు ఇండియావైడ్‌గా సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది.బాలీవుడ్ భామ జాన్వీకపూర్. దేవర సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ కూడా ఇచ్చిన ఈ భామ ఇటీవలే మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. జాన్వీకపూర్ నటించిన తాజా చిత్రం ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద మిక్స్ డ్ టాక్‌తో మొదలై.. నెగెటివ్ రివ్యూస్ తెచ్చుకుంది. అక్టోబర్ 2న విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయింది. ఇప్పటివరకు కేవలం రూ.30 కోట్లు మాత్రమే రాబట్టింది. శషాంక్ ఖైతాన్ డైరెక్ట్ చేసిన ఈ మూవీని బాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ ధర్మ ప్రొడక్షన్స్ నిర్మించింది. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో వరుణ్ ధవన్ హీరోగా నటించాడు. హిందీలో చాలా కాలంగా మంచి కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న జాన్వీకపూర్‌కు ఈ సినిమా తీవ్ర నిరాశనే మిగిల్చిందని తాజా ఫిగర్స్ చెబుతున్నాయి.ఇక జాన్వీకపూర్ తెలుగులో నటిస్తోన్న రెండో ప్రాజెక్ట్ పెద్దిపైనే తన ఆశలన్నీ పెట్టుకుంది. ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. స్పోర్ట్స్ డ్రామా బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు

# క్లాసీ ఛాంపియన్...



శ్రీకాంత్ తనయుడు రోషన్ కథానాయకుడిగా రూపొందుతున్న పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'. జాతీయ అవార్డు గ్రహీత అర్జున్ అద్వైతం దర్శకుడు. జీ తెలుగు సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా సినిమాను విడుదల చేయనున్నట్టు సోమవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలియజేశారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చిందని, ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నదనీ, మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనుల్ని కూడా పూర్తి చేస్తున్నామని, ఇండియన్ బాక్సాఫీస్‌కు ఈ సినిమా పెద్ద బూస్ట్‌ని ఇవ్వనున్నదని మేకర్స్ నమ్మకం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా విడుదల చేసిన రిలీజ్‌డేట్ పోస్టర్‌లో లాంగ్ డార్క్ ఓవర్‌కోట్ ధరించి క్లాసీ లుక్‌లో ఎయిర్ క్రాఫ్ట్ నుంచి బయటకొస్తున్న హీరో రోషన్‌ని చూడొచ్చు.

# 'మిస్సైల్ బోల్ట్'తో భారత చిరుత..



పరుగులో వేగం, టెక్నిక్ జోరందుకునేనా..!

భారత అథ్లెటిక్స్‌లో సంచనలంగా మారిన అనిమేశ్ కుజుర్ తన అభిమాన హీరోను కలిశాడు. తాను ట్రాక్ మీద చిరుతలా పరుగెత్తడానికి .. భారత ఫాస్టెస్ట్ మ్యాన్‌గా అవతరించడానికి స్ఫూర్తినిచ్చిన 'ఉసేన్ బోల్ట్'తో ముంబైలో ముచ్చటించాడు అనిమేశ్. పుమా కంపెనీ నిర్వహించిన కార్యక్రమంలో జమైకా స్టార్ పలువురు క్రీడా ప్రముఖులను కలుసుకున్నాడు. భారత పరుగుల వీరుడిగా ఎదుగుతున్న అనిమేశ్‌తో కాసేపు కబుర్లు చెప్పాడు బోల్ట్. ఈ సందర్భంగా ఇరువరు రన్నింగ్ ట్రాక్ మీద అద్భుతాలు సృష్టించడం గురించి చర్చించుకున్నారు. బోల్ట్, అనిమేశ్ కలిసి ఉన్న ఫొటోను పుమా కంపెనీ ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. 100 మీటర్లు, 200 మీటర్ల పరుగులో జాతీయ రికార్డు నెలకొల్పిన అనిమేశ్ పుమా ఫ్యామిలీతో కలిసినందుకు గర్వంగా ఉంది అని క్యాప్షన్ రాసుకొచ్చింది. తన ఐడల్ బోల్ట్‌ను కలిసిన ఆనందాన్ని మాటల్లో వర్ణించలేకతున్నానని అనిమేశ్ అన్నాడు. బోల్ట్ సైతం యువకెరటంపై ప్రశంసలు కురిపించాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com